వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 24, మార్చి 2025 16 పేజీలు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





2లో..

# మీరు ఆపినా.. మేం ఆపం..




అనుమతులు లేకుండానే భారీ భవన నిర్మాణం

టీపీవో అడ్డుకున్నా లెక్క చేయని వైనం

ఉన్నతాధికారి అండతో వెలుస్తోన్న భవంతి

సాన్ మారియా స్కూల్ యాజమాన్యం నిర్వాకం



జనగామ, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి: ఓ స్కూల్ యాజమాన్యం కొందరి అండదండలతో తమకు చట్టం వర్తించబోదంటూ ఒంటెత్తు పోకడను ప్రదర్శిస్తోంది. రూల్స్ జాన్తానై అంటూ తమ ఇష్టానుసారం అక్రమ నిర్మాణానికి సై అంటోంది. అధికారులు అడ్డుకున్నా పెడచెవిన పెడుతూ తమ అక్రమ కార్యాన్ని యథేచ్ఛగా సాగిస్తోంది. అనుమతులు లేకున్నా.. నిబంధనలు ఎన్నో ఉన్నా వాటి భేఖాతర్ చేస్తూ భారీ భవంతిని నిర్మిస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతోంది. ఇక్కడ ఎవరేం పట్టించుకోరు.. మన పనికి అడ్డొచ్చే నాథుడే లేదంటూ ఓ బడా కాంట్రాక్టర్ (మునిసిపల్ ) ఊతమివ్వడంతో సదరు యాజమాన్యం ఎవరినీ లెక్క చేయకుండా ఈ అక్రమ పర్వానికి కాలు దువ్వుతోంది. ఈ తతంగం వెనుక ఓ ఉన్నతాధికారికి భారీ ముడుపులు చెల్లినట్లు ప్రచారం జరుగుతోంది. వివరాల్లోకెలితే.. జనగామ పట్టణంలోని హైదరాబాద్ రో డ్డుకు సమీపంలో గల విద్యా సంస్థ సాన్ మారియా స్కూల్ యాజమన్యం అనుమతులు లేకుండానే ఓ పెద్ద భవనాన్ని నిర్మిస్తోంది. ఇందు కోసం మునిసిపల్ శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది.

2 లో..

## అక్రమ మట్టి తరలింపులో
# మాకు అడ్డేది..!

2 లో..



అధికారుల అనుమతులు లేకున్నా భీంకర గర్వంగా పోతున్నాం..

మా ఫోటోలు తీసుకుంటే మాకు ఒరిగేది ఏముంది..!

సెలవు దినంలో యామన్ పల్లి పులిచేరు కుంటలో అక్రమట్టి తవ్వకాలు..

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..!

**మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమ మట్టి దందాలో జిల్లాలో అగ్రస్థానంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఆటవిడుపుగా అక్రమ మట్టి దందదారులకు చేయుతనిస్తూ మామూళ్ల మత్తులో తులతూగుతున్నారు. ఇందుకు నిదర్శనం మహాముత్తారం మండలంలోని యామన్ పల్లిలో గల గడ్డగూడెం పులి చేరుకుంటలో ఆదివారం పూట సెలవుదినంగా మాటు వేసి అక్రమ మట్టి దందదారులు తమకేంటి అన్నట్లుగా గర్వంగా రవాణా చేయడం కోసమేరుపు. ఇది ఏంటి అని ప్రశ్నించిన స్థానికులను, మీడియాను లైట్ తీసుకుంటూ రవాణా చేయడం గమనార్హం. అంతేకాకుండా ఇప్పటికే మండలంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు పనులలో అనుమతులు లేకుండా అక్రమ మట్టి రవాణాలను కొనసాగిస్తున్నారు.



## జర జాగ్రత్త..
# అక్కడ ఆగం ఆగం..

2 లో..

జర కండ్లు అటు తిప్పితే ఇక అంతే..

300 టిప్పర్ లు పోటీ పడి చక్కర్లు కొడుతున్నాయి...

అక్కడ ఒక ట్రాఫిక్ సిగ్నల్ లేదు..ట్రాఫిక్ పోలీసుల జాడ లేదు...

పొంచి ఉన్న ప్రమాదం...

హన్మకొండ బ్యూరో; మార్చి 24. ప్రభాత వార్త: ద్విచక్ర వాహనం దారులు జర జాగ్రత్త.అక్కడ ఆగం ఆగం ఉంది. ఏకంగా 300 టిప్పర్ లు పోటీ పడి చక్కర్లు కొడుతున్నాయి. ఇదంతా హన్మకొండ జిల్లా కేంద్రంలో భద్రకాళి చెరువు పూడిక తీత పనుల విషయంలో టిప్పర్ డ్రైవర్ ల స్పీడ్ గురించి వాహన దారులు బయపడుతున్నారు. భద్రకాళీ చెరువు లో పూడిక పనులు ఇటీవల వేగ వంతం అయ్యాయి. భద్రకాళీ చెరువు నుంచి పద్మాక్షి దేవాలయం రోడ్ మీదుగా హంటర్ రోడ్ ద్వారా చెరువు మట్టిని తరలిస్తున్నారు.హంటర్ రోడ్ శ్యామ్ పేట చౌరస్తా దాటక పెట్రోల్ బంక్ ఎదురు గల్లి నుండి టిప్పర్ లు నడుస్తున్నాయి. ఇదే దారిలో టిప్పర్ లు బయటికి రావడం,అదే దారి గుండా లోపలికి టిప్పర్లు ప్రయాణిస్తున్నాయి. అక్కడ ఒక పోలీసు సిగ్నల్ పాయింట్ లేదు కదా ట్రాఫిక్ పోలీసులు కూడా లేరు. టిప్పర్ లు ఇస్తాను సారంగా హెవీ స్పీడ్ తో ..

# మీరు ఆపినా.. మేం ఆపం..



మొదటిపేజీ తరువాయి

అనుమతులు వచ్చాక నిబంధనలను అనుసరించి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కానీ సదరు స్కూల్ యాజమాన్యం ఇవేమీ పాటించకుండానే ముందుకు వెళ్తోంది. కనీసం అనుమతులు రాకముందే నిర్మాణ పనులను చేటట్టడం గమనార్హం. జనగామ పట్టణంలోని మూడో వార్డులో ఇప్పటికే విద్యాసంస్థగా ఉన్న సాన్ మారియా స్కూల్ యాజమాన్యం ఈ తతంగానికి పాల్పడుతోంది. సర్వే నంబర్ 255లో వారికి సంబంధించి సుమారుగా 596 గజాల స్థలం ఉంది. ఈ స్థలంలో నిర్మాణాన్ని చేపట్టాలని భావించిన యాజమాన్యం అతి తెలివి ప్రదర్శించింది. అనుమతులు రాకుండానే.. ప్రభుత్వ రుసుము, సెట్ బ్యాక్ నుంచి నష్టం వాటిల్లకుండా సాన్ మారియా స్కూల్ అడ్డదారి తొక్కారనే విమర్శలు వినిపిస్తున్నాయి. 596 గజాల స్థలం నాలుగు ప్లాట్లుగా రికార్డుల్లో ఉన్నట్లు సమాచారం. మొత్తం స్థలంలో ఒకేసారి నిర్మాణం చేపడితే సెట్ బ్యాక్ పోవడంతో మార్టిగేజ్ సమస్య ఉంటుందని అడ్డదారిని వెతుక్కున్నారు. ఈ స్థలంలో గతంలో కేవలం 200 గజాల్లో భవన నిర్మాణానికి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ అనుమతులు రాకుండానే నిర్మాణ పనులు చేపడుతుండడంతో మునిసిపల్ టీపీవో పనులను అడ్డుకున్నారు. ఆ తరువాత కేవలం 200 గజాల్లో నిర్మాణానికి జనవరి 22 తేదీన అనుమతి వచ్చింది. అయితే అనుమతులు కేవలం 200 గజాల్లో నిర్మాణానికి రాగా.. వీరు మాత్రం 596 గజాల స్థలంలో నిర్మాణం చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అదనంగా భారీ స్థలంలో ఈ నిర్మాణం చేపట్టడం వెనుక జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ (మునిసిపల్) మరియు తాజా మాజీ కౌన్సిలర్ వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు సమాచారం. "పట్టణంలో నాకెవరు అడ్డూ లేరు.. ఎంత పెద్ద అధికారినైనా మ్యానేజ్ చేయగలం ... ఈ పనులను అడ్డుకునేది ఎవరు... మీరు కానివ్వండి.. అంతా మేము చూసుకుంటా" అని కితాబు ఇస్తూ పనులను ముందుండి నడిపిస్తున్నారు. ఆ కాంట్రాక్టర్ , తాజా మాజీ కౌన్సిలర్ స్వయంగా ఓ ఉన్నతాధికారికి భారీగా ముడుపులు ఇప్పించి నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. సదరు పాఠశాల యాజమాన్యం, కాంట్రాక్టర్ కలిసి మునిసిపల్ శాఖను తప్పుదోవ పట్టిస్తూ చేపడుతున్న ఈ నిర్మాణంపై స్థానికులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సదరు అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# జర జాగ్రత్త..అక్కడ ఆగం ఆగం....

మొదటిపేజీ తరువాయి

రోడ్ మీద కి వస్తున్నాయి.అదే స్పీడ్ తో లోనికి పోతున్నాయి.టు వీలర్ లో ప్రయాణించే వారు బయపడుతున్నారు. ఎప్పుడూ ఎలా ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు.కొంచెం అజాగ్రత్తగా బండి నడిపితే అంతే సంగతి.

**ఇటీవల మంత్రి సురేఖ పర్యటన...**

ఇటీవల మంత్రి కొండా సురేఖ భద్రకాళి చెరువు పూడిక తీత పనుల విషయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. వర్షా కాలం ప్రారంభం కంటే ముందు చెరువు పూడిక తీత పనుల పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అక్కడ పనులు వేగ వంతం అయ్యాయి. ఏకంగా 300 టిప్పర్ లారీలు పెట్టి చెరువు పూడిక పనులు చేపట్టి పనులు చాలా వేగ వంతం అయ్యాయి. దీంతో టిప్పర్ లారీలు పోటీలు పడి చక్కర్లు కొడుతున్నాయి. ఈ పోటీలో వాహన దారులు బయపడుతున్నారు.

**ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు..**

పద్మాక్షి దేవాలయం రోడ్ నుండి మెయిన్ రోడ్ జంక్షన్ లో ఒక ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరగవని వాహన దారులు అంటున్నారు. అదే సమయంలో ఒక ట్రాఫిక్ పోలీస్ కూడా అవసరం ఉందని అంటున్నారు.





# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి ఒక్క బహు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను రూ.7,36,50,000లతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి అందించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని, గత



పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించిన అసంపూర్తిగా వదిలివేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చడానికి 1,56 వేల ఇండ్లు అసంపూర్తిగా ఉండడంతో ఇండ్లను పూర్తి చేసి అందించడం జరిగిందని, ఇంకా కొన్ని ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రతి పేద వాళ్లకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.387 కోట్లు



మంజూరు చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి నిరుపేద గిరిజన కుటుంబానికి తప్పనిసరిగా పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, శ్రీ సీతారామ చంద్రుడు ఆశీస్సులతో తప్పనిసరిగా ఈ నియోజకవర్గానికి అభివృద్ధి దిశగా తీసుకుపోతామని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





**హన్మకొండ బ్యూరో, మార్చి 24. ప్రభాత వార్త:**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. ఇన్ స్పెక్టర్ వట్టే చేరాలు కథనం ప్రకారం... మండలంలోని సీతంపేట కు చెందిన బౌతు మహేష్ (20), దుర్గం పవన్ కళ్యాణ్ (22) ఇద్దరు మిత్రులు. వీరు తమ ద్విచక్ర వాహనంపై సీతంపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ అతివేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి విషయం తెలిసిన ఇన్ స్పెక్టర్ వట్టే చేరాలు, ఎస్సైలు దేవేందర్, శీలం రవి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ఎంజీఎం మార్చురికి తరలించారు. అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు పరారీలో ఉన్న టిప్పర్ డ్రైవర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్టు ఇన్ స్పెక్టర్ చెరాలు వెల్లడించారు.

# అక్రమ మట్టి తరలింపులో మాకు అడ్డేది..!

మొదటిపేజీ తరువాయి

ఆదివారం సెలవు దినంగా అక్రమ మట్టి రవాణా చేస్తున్న విషయంపై ఖిప్రభాతవార్తఖి ఇరిగేషన్ ఏఈ ని వివరణ అడగగా తమకు మాత్రం ఎలాంటి అనుమతులు ఇచ్చిన దాఖలాలు లేవని, ఇట్టి విషయంలో శాఖ పరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే అక్రమ మట్టి విషయంలో ఖిప్రభాతవార్తఖి తమదైన చర్యలో తవ్వకాలు జరుగుతున్న ప్రదేశంలో ఫోటో వివరణలతో కూడిన సమాచారాన్ని చేదిస్తున్న సమయంలో జెసిబి డ్రైవర్ తో పాటు అక్కడి నిర్వహణ ఫోటోలు తీసుకుంటే, అగర్వంగా, అమర్యాదలతో తీసుకోండి తమకేంటి అన్నట్టుగా వ్యంగ్యంగా మాటలు చేపడుతూ, మాకే అధికారుల అందండలు ఉన్నాయని చెప్పుకోవడం సర్వత్ర విమర్శలకు తావునిస్తుంది. ఇంతే కాకుండా సదరు వ్యక్తి ఓ ఎమర్జెన్సీ వాహనములో వాహన డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్నారని సదరు జిల్లా మేనేజర్ నీ వివరణ అడగగా తమ దృష్టికి ఇవేమీ రాలేదని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన తరువాత జవాబు ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంతో పాటు సంబంధిత శాఖల అధికారులు అక్రమ మట్టి తరలింపులో ప్రత్యేక చర్యలు చేపట్టి, జరిమానాలతో పాటు శాఖపరమైన చర్యలు చేపడితే గాని అక్రమ మట్టి రవాణా తరలింపు సాగకుండా ప్రభుత్వ ఖజానాను అక్రమ దారులలోకి పోకుండా నిలుపుదల చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# చెత్తతో ఇటుకలు తయారు చేయడం ద్వారా గ్రామపంచాయతీకు ఆదాయం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-రూ.1.40కోట్లతో నిర్మించిన డంపింగ్‌యార్డు ప్రారంభించిన మంత్రి**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మనుబోతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన మిగిలి పోయిన పనులు ఏమైనా ఉంటే పూర్తి చేయాలని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## సంతానలేమితో ఒకరి ఆత్మహత్య

*భూపాలపల్లి(చిట్యాల), మార్చి 23 ప్రభాతవా ర్త :*



వివాహం జరిగి 30 ఏళ్లు గడిచిన సంతానం కలుగలేదని మానసిక వేదనకు గురైన భూక్య నరసింహ ( 55) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని లక్ష్మీ ్మపురం తండాలో ఆదివారం జరిగింది. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లక్ష్మీ ్మపురం తండకు చెందిన భూక్య నరసింహ గత కొంతకాలంగా టీబి వ్యాధితో బాధపడుతున్నట్లు చెప్పారు. వ్యాధి కారణంగా పిల్లలు కలువ లేదని మానసిక వేదనకు గురైన నరసింహ ఇంటి ముందు ఉన్న చెట్టుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మృతుడి భార్య విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

*హన్మకొండ బ్యూరో.మార్చి 24. ప్రభాత వార్త*



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. ఇన్ స్పెక్టర్ వట్టే చేరాలు కథనం ప్రకారం... మండలంలోని సీతంపేట కు చెందిన బౌతు మహేష్ (20), దుర్గం పవన్ కళ్యాణ్ (22) ఇద్దరు మిత్రులు. వీరు తమ ద్విచక్ర వాహనంపై సీతంపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ అతివేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి విషయం తెలిసిన ఇన్ స్పెక్టర్ వట్టే చేరాలు, ఎస్సైలు దేవేందర్, శీలం రవి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ఎంజీఎం మార్చురికి తరలించారు. అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు పరారీలో ఉన్న టిప్పర్ డ్రైవర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్టు ఇన్ స్పెక్టర్ చెరాలు వెల్లడించారు.

## భగత్ సింగ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

*బచ్చన్నపేట, మార్చి 23 పభాతవార్త :*

భగత్ సింగ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలోని సిపిఎం కార్యాలయం ముందు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు నన్ను చంపవచ్చు కానీ నా ఆలోచనలు చంపలేరు వారు నా శరీరాన్ని నలిపి వేయగలరు కానీ నా ఆత్మను నలిపివేయలేరు అంటూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన భగత్‌సింగ్ ఈ భగత్‌సింగ్ పేరు వింటే చాలు భారతీయుల నరాల్లో నెత్తురు ఉడుకుతుందని గర్వంతో గుండె ఉప్పొంగుతుందని ఆయన ఆలోచనలు ఆశయాలు ఆవేశం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకమని అట్లాంటి గొప్ప విప్లవకారుడుగా స్వతంత్ర సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. దేశమాత విముక్తి కోసం విజయము వీర మరణము అంటూ యువతను ఉత్తేజపరిచి రాజులేని పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడని మనోధర్యం కోల్పోకుండా మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని అలాంటి మహనీయుని ఆశయాలు ఇప్పుడున్న యువత భగత్‌సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామగల అశోక్, కర్రే రాములు, గంధమల్ల కృష్ణయ్య, బావనపల్లి సంపూర్ణ, కర్రె మమత, కొమ్ము శిరీష, గంగర బోయిన బుచ్చమ్మ, ఎర్ర మమత, లతకుమారి, కడప లక్ష్మి, కొలువురు శ్రీలత, జంగిటి లక్ష్మిహైమ, సాయిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ కోసం సహాయం చేస్తే చితక బాదారు

**బైక్ పై సిటీ తిప్పి చావా బాదారు**

**ముస్లిం ల జోలికి వస్తె చంపుత అని బెదిరింపు**

**నిందితుల పై హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు.**

**జనగాం జైలు కు రిమాండ్**

*హన్మకొండ బ్యూరో.మార్చి24.ప్రభాత వార్త.*

ఉద్యోగం కావలి అని అడిగిన మహిళకు సహాయం చేసిన వ్యక్తి పై సిటీ మొత్తం బైక్ పై తిప్పుతూ కొట్టిన సంఘటన నగరం లో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే హిందూ యువకుడిని హనుమకొండ చౌరస్తాలో సుమారు 3 గంటలకు కిడ్నాప్ చేసి వివిధ ప్రాంతాలలో తిప్పుకుంటూ అలంకార్, జాన్ పీరీల, లేబర్ కాలనీ, గ్రీన్ బావాచి వెనకాల గల పురాతన భవనంలో 30 మంది కర్రలతో, ఇనుప పైపుతో, యువకుడి ప్యాంటు బెల్టుతో అతి దారుణంగా రక్తం వచ్చే విధంగా కొట్టడం జరిగింది. ఇంకొకసారి ఎవ్వరైనా ముస్లిం అమ్మాయితో హిందూ మాట్లాడితే చంపేస్తామని బెదిరించారు. వివరాలు ఇలా.. సాయిచరణ్ గౌడ్ తండ్రి రాజు గౌడ్ న్యూ శామ్ పేట్ .ఇతను డో మీ నో స్ లో పిజ్జా డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు.అతనిని ఒక ముస్లిం మహిళ ఉద్యోగం కోసం అడగగా సాయి తనకు తెలిసిన వారి ద్వారా ఆమెకు ఉద్యోగం ఏర్పాటు చేయడం జరిగింది .అది గమనించిన ముస్లిం యువకులు సాయి నీ బైక్ పై సిటీ తిప్పుకుంటూ బెల్ట్,ఇనుప పైపు,కర్రలతో చావా కొట్టారు.ఇందితులను హన్మకొండ పోలీస్ లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సమాచారం.హిందూ యువకుడు జాబ్ విషయంలో ముస్లిం అమ్మాయి కి సహాయం చేసే విషయంలో మాట్లాడినందుకు అతి కిరాతకంగా దాడి చేసిన గుండాల పై కఠిన చర్యలు తీసుకోవాలిలేనియెడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో సి పి ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శన తెలియజేయడం జరుగుతుంది. దానికి పాల్పడ్డ పదిమందిలో ఆరుగురిని జడ్జి ముందు హాజరు పరిచిన పోలీసులు 14 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి.

## నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, మార్చి 23 ప్రభాతవార్త*



ఎక్కడోపుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1994-95 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 42మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులకు మెమోంటోలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను ఒకసారి తిరిగి గతంలో జరిగిన వాటిని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో సదానందం, రాజు, పూర్ణచందర్, గోవర్ధన్, కుమారస్వామి, మహేందర్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**- కొత్తగూడెం క్లబ్‌లో ముస్లీంలకు ఇఫ్తార్ విందు**

**- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి**

*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, నాగేంద్ర త్రివేది, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా నాయకులు పెదబాబు, తదితరులు ఇఫ్తార్ దావత్ లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 2500 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాస ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్, రైల్వే బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మసూద్, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ వాసు, కనుకుంట్ల శ్రీను, జనసమతి ప్రసాద్, ఆర్టీఏ బాదర్ల జోషి, టెలికం బోర్డ్ సభ్యులు బోదాసు కనకరాజు, నాయకులు పూనెం శ్రీను, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యభగవానుని రూపంలో దర్శనం ఇచ్చిన పరమశివుడు

*నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త*

ఆదివారం మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ఆ పరామశివుడు సూర్యభగవానుని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. దేవాలయ అర్చకులు పెందోట మురళీమోహనచార్యులు వేకువ జామున శివలింగానికి సూర్యభగవానుని రూపంలో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు దేవాలయానికి ఉదయం



నుండే పోటెత్తారు. దేవాలయంలోని సహదేవతలకు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించిన అనంతరం బిలువ దళ అర్చన కార్యక్రమం చేపట్టి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాక పరిసర గ్రామాల భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తుల ఇంటికి భద్రాచలం శ్రీరాముల వారి తలంబ్రాలు

## భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు

*మహాదేవపూర్, మార్చి 23, ప్రభాతవార్త*







భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తుల ఇంటికే చేరుస్తామని. ఇందుకోసం బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు భూపాల్ పల్లి డిపో మేనేజర్ ఏ ఇందు తెలిపారు . తలంబ్రాలు కావలసినవారు బుకింగ్ కోసం ఈ నెంబర్లను 9154298764, 8801048382 సంప్రదించ గలరు. స్వామివారి తలంబ్రాల కోసం 151 రూపాయలను చెల్లించగలరు. స్వామివారి కళ్యాణం అనంతరం కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలను భక్తుల ఇంటికి పంపిస్తామని పేర్కొన్నారు.

# కాళేశ్వరంలో జోరుగా కొనసాగుతున్న హనుమాన్ దీక్షలు!

*మహాదేవపూర్ (కాళేశ్వరం), మార్చి 23, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ఆదివారం రోజున భక్తులు హనుమాన్ దీక్ష మాలధారణను స్వీకరించి హనుమాన్ దీక్షలు కొనసాగిస్తున్నారు. ఆలయ అర్చకులు మాడుగుల బాపు శర్మ, పవన్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం 400 మంది వరకు స్వాములకు మాలలు వేశారు. హనుమాన్ చిన్న జయంతికి ఇంకా 19 రోజులే ఉండటంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు.

# ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్

*కాటారం, మార్చి 23, ప్రభాతవార్త*



కాటారం గ్రామపంచాయతీలోని గంట గూడానికి చెందిన గజ్జల సమ్మయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందడంతో సంవత్సరీక కార్యక్రమానికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంను కాటారం మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ అందజేసినట్లు ప్రకటించారు.

# మయన్మార్ లో ఉన్న బాధితులను వెంటనే స్వగృహం తీసుకొని రావాలి

## బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్

*మహాముత్తారం, మార్చి 23, ప్రభాతవార్త*



కొన్ని నెలల క్రితం మహాముత్తారం మండలం నిమ్మగూడెం, దొబ్బలపాడ్ గ్రామాల నుండి ఇద్దరు యువకులు ఉపాధి కోసం మయన్మార్ కి వెళ్లి చిక్కుకున్నారు. వారి కోసం కరీంనగర్ లో ..కేంద్ర హోం సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ ని .. కుటుంబ సభ్యులతో కలిసి అక్కడ ఉన్న యువకులను వెంటనే మన దేశంకి తీసుకొని రావాలని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ విన్నపించారు. ఆ యువకుల పూర్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారిని తీసుకొని వచ్చే బాధ్యత నాదే అని బండి సంజయ్ హామీ ఇచ్చారు. వీరితో బాధిత కుటుంబ సభ్యులు మరియు ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*కాటారం, మార్చి 23, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామం నేతకాని వాడకి చెందిన జిముడ దుర్గమ్మ ఇళ్ళు ఆదివారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో దగ్ధమైంది. విషయం కాస్తా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి చేరింది. ఈ నేపథ్యం లో శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వ్యక్తిగత సహాయకులు కొక్కు ప్రవీణ్ సందర్శించి బాధితులను పరామర్శించారు. వారికి నిత్యావసర సరుకులు అందజేసి ఆర్థిక సాయంచేశారు. అనంతరం ప్రవీణ్ జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి ,ట్రాన్స్ కో, ఫైర్ అధికారులతో మాట్లాడి విషయాన్ని తెలియచేసారు. ప్రవీణ్ వెంట ఐయిలినేని నవీన్ రావ్, ఓన్న వంశవర్ధన్, గంధం బాలరాజు గంధం భీమయ్య, నూకల సారయ్య, పాగే సురేష్, పాగే సమ్మయ్య, కుమ్మరి నగేష్, జాడి రామయ్య లు ఉన్నారు.

# ఎబీవీపీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ లకు ఘన నివాళి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఎబీవీపీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశంచి డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి ఉరిత్రాడును ముద్దాడిన యువ కిశోరాలైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 1930వ ప్రాంతంలో దేశ ప్రజల్లో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించి మన స్వాతంత్రం మన చేతుల్లోనే ఉందని ప్రజల్లో చైతన్యాన్ని నింపి దేశం కోసం, ధర్మం కోసం భరతమాత సంకెళ్ళను త్రెంచడం కోసం ప్రాణాలర్పించిన ఆముగ్గురు వీరుల పోరాట స్ఫూర్తిని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ప్రశాంత్, ఎబివిపి కేయూ ప్రధాన కార్యదర్శి శివ, సంయుక్త, సాయి ప్రియ, విష్ణు వర్ధన్, పున్నంచందర్ పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేద్దాం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 23 ప్రభాతవార్త :*




కెయులో కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత కుల, మత, దోపిడీ, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు కె.యు. గర్ల్స్ హాస్టల్స్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించి, 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులో, నునూగు మీసాల నవయవ్వనంలో భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం తమ విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. నేటి విద్యార్థి, యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్, వంశీ, సహాయ కార్యదర్శులు, యాదగిరి, చందన, కోశాధికారి సంగీత, యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్ ,మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన, మనోజ్, నవీన్, అంజు, వినయ్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

## -సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ ఆద్వర్యంలో కాగడాల ప్రదర్శన

*గార్ల, మార్చి23 ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య సమరయోదుడు, బ్రిటిష్ సామ్రాజ్యావాదాన్ని గడగడలాడించిన వీరకిశోరం షాహిద్ భగత్‌సింగ్ వర్ధంతిని సిపిఎం మండల పార్టీ ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు ముఖ్యఅతిధులుగా పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ కమిటిల ఆద్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటాలను, కాగడాలను వెలిగించి మండల కేంద్రంలో ప్రధాన పురవీధులలో ప్రదర్శననిస్తు ఇంక్విలాబ్ జిందాబాద్ అంటు నినాదాలు చేస్తు భారిగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు బ్రిటిష్ పాలకులపై చిన్నతనం నుండే పోరాటాలు చేస్తు తన23వ యేటనే ఉరికంబాన్ని ముద్దాడి ఎందరో మహానుబావులు, యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు వంగూరి కొండయ్య, సిపిఎం, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, తాళ్ళపల్లిరమా, బాగం లోకేశ్వరరావు. చింత మౌనిక, అలవాల రామకృష్ణ, మోహన్, కైబాబు, వీరభద్రం, బుజ్జి, అశోక్, సంగు నాగేంద్ర పవన్‌కుమార్, నాగేశ్వరావు, పవన్, ప్రవీణ్, రాంబాబు, ఉమావతి, లక్ష్మీ, కార్మికులు, తదితరులున్నారు.



# యథేచ్ఛగా ఫుట్ పాత్ కబ్జాలు

**దర్జాగా అక్రమ వ్యాపారాలు!!**
**ఇబ్బందుల్లో ప్రజలు!!**
**పట్టించుకోని పోలీసులు!!**
**చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్**



**(పరకాల ప్రభాత వార్త)** పరకాల మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ చౌరస్తా చుట్టూ కొందరు వ్యక్తులు ఫుట్ పాత్ లను యథేచ్ఛగా కబ్జా చేసి దర్జాగా అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారు. రోజులు కాదు.... వారాలు కాదు.... నెలలు కాదు.... సంవత్సరాల తరబడి ఫుట్ పాత్ లను కనిపించకుండా చేశారు. అటు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఇటు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. బస్టాండ్ చౌరస్తా , వెల్లంపల్లి రోడ్డు, హుజురాబాద్ రోడ్డు ప్రాంతాలలో ఫుట్ పాత్ తో పాటు రోడ్డుపై యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తూ వాహనదారులకు, ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోకపోతేనే చలానా విధించే పోలీసులకు సంవత్సరాల తరబడి దర్జాగా ఫుట్ పాత్ కబ్జా చేసి అక్రమ వ్యాపారాలు చేస్తుంటే కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ వ్యాపారాలు జరుగుతుంటే పరకాల పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ కొందరు వ్యాపారులు ఫాస్ట్ ఫుడ్, పండ్లు, కూరగాయలు, తదితర వ్యాపారాలు చేస్తున్నారు. ఇటువంటి వ్యాపారుల వల్ల ప్రజలు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డు ఇరుకుగా మారి నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వెంటనే అటు పురపాలక సంఘం కమిషనర్, పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని ఫుట్ పాత్ కబ్జాలను అరికట్టి అక్రమ వ్యాపారాలను శాశ్వతంగా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.




# భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఆదర్శం

*పరకాల మార్చి 23 (ప్రభాత వార్త)*



భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ చేసిన ప్రాణత్యాగం నేటితరం యువతకు అర్థం కావాలని ప్రజా సంక్షేమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మడికొండ రఘుపతి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క చిరంజీవి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని అమరధామంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా జర్నలిస్ట్ పాషా ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్, రాజా గురు ముగ్గురూ నవ్వుతూ ఉరికంబానెక్కిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు అన్నారు. వారి మరణం భారత దేశ ప్రజల్లో ఎంతో స్వాతంత్ర స్ఫూర్తి, చైతన్యం నింపిందన్నారు.నేటి యువత వారి త్యాగాలను తెలుసుకొని సామాజిక బాధ్యతతో, దేశభక్తితో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం మేధావులు భగత్ సింగ్ చేసిన త్యాగాలను సమాజంలో చాటి చెప్పాలన్నారు. ప్రాథమిక పాఠశాల పాఠ్యపుస్తకాలలో స్ఫూర్తి నింపే భగత్ సింగ్ పాఠ్యాంశం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య, శనిగరపు శ్రీనివాస్, మేరుగు చంద్ర మోళి, చరణ్, అభిలాష్, శ్రీకాంత్, రాజవీరు, అశోక్, అజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని జంతర్ మంతర్ కు బయలుదేరిన ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ

*మార్చి 23, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 24వ జంతర్ మంతర్ దగ్గర భారీ బహిరంగ సభకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు 50 మందితో ఆదివారం బయలుదేరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటం, రాష్ట్రంలో విద్యుత్ బస్సులు రావడం మూలంగా ఆర్టీసీ ప్రశ్నార్థకంగా మారింది అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ ఆర్ చందర్ అన్నారు. ఆర్టీసీకి సంబంధం లేని సంస్థలకు అప్పగించి ఆర్టీసీ సంస్థలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని, మోటార్ వెహికల్ చట్టం 2019 సవరించాలని అన్నారు. నేషనలైజేషన్ పేరిట కారు నుండి బస్సు వరకు సంవత్సరానికి 10.000, లు లక్షా, రెండు లక్షలు, మూడు లక్షలు తీసుకొని ఇష్టారాజ్యంగా ఇచ్చే పద్ధతిని విరమించుకోవాలని, ఆర్టీసీలను బలోపేతం చేయాలని, విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టీసీకి అప్ప చెప్పాలని, అట్టి సబ్సిడీ ఆర్టీసీకి కేటాయించి ప్రజా రవాణాను కాపాడాలని సిహెచ్ ఆర్ చందర్ అన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికుల, ప్రజల రవాణా దృష్టిలో ఉంచుకొని బస్సులను పెంచి మెరుగుపరచాలని, 14 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు వర్తించే హక్కులను సమీక్షి ంచాలని, యూనియన్లు లేవని అబద్ధపు ప్రచారం చేస్తూ




కార్మికులను ఏ కాకులు చేస్తూ శారీరకంగా మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ అడ్డా మీద కూలీ లెక్క టైం అంటూ లేక 141 ప్రకారం ఆపరేట్ చేయాల్సిన బస్సులను ప్రైవేటు లారీ డ్రైవర్ల లాగా బస్సు అప్పజెప్పి 24 గంటల డ్యూటీ బస్సు సీరియల్ లో పెట్టించి టైం తో సంబంధం లేకుండా పగలనక రాత్రనక డ్యూటీలు చేసే విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యల కోసమే సమరవ శంఖారావం పూరించిన ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 మంది కార్మికులం బయల్దేరి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి చట్టాలను సవరించడం కోసం సాగ ఈ పోరాటంలో ఆర్టీసీ కార్మికులందరూ సంఘీభావం తెలపాలని స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా కమిటీ కోరుతుందని జిల్లా అధ్యక్షుడు సిహెచ్ ఆర్ చందర్ అన్నారు.

# ఆదివాసి హక్కులను హరిస్తున్న బిజెపి

**ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్**

*మార్చి 23, ప్రభాతవార్త బాలసముద్రం :*



హనుమకొండ హరిత కాకతీయ హోటల్ లో ట్రై కార్ చైర్మన్ ( ఆదివాసి రాష్ట్ర అధ్యక్షుడు) బెల్లయ్య నాయక్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు.వచ్చే నెల 13,14,15 తేదీలలో హనుమకొండలో ఆదివాసు లకు ప్రస్తుత పరిస్థితులపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం అన్నారు. ఆదివాసి హక్కులను హరిస్తున్న బిజెపి విధానాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదివాసులకు దశ దిశ నిర్దేశం చేయనున్నాం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేసిన కుల గణన కేవలం బీసీ కులగణ మాత్రమే కాదు అని అన్ని కులాలను ఎవరి శాతం ఎంత అని నిర్ధారించాం అని అన్నారు. కులగణను బిజెపి తప్పు పట్టడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.ఆదివాసులకు బిజెపి చేస్తున్న అన్యాయాలపై శిక్షణ తరగతులలో మేధావులతో అవగాహన కల్పిస్తాం అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీలను అనిచివేస్తుంది అని అన్నారు.బిజెపి పార్టీ విధా నాలు కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్నాయి. డి లిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాలకే మేలు జరుగుతుంది, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అన్నారు.దేశం కోసం పోరాడిన వారి చరిత్రను కనుమరుగు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుంది... బిజెపి పార్టీ కేవలం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతోనే ముందుకు సాగుతుంది అని అన్నారు. రాష్ట్రంలో ఆదివాసులను మేల్కొల్పేందుకే శిక్షణ తరగతులు నిర్వ హిస్తున్నాం అన్నారు.ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులు హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి ఉమ్మడి జిల్లా చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్, ఆదివాసి ట్రైనింగ్ క్యాంప్ ఇంచార్జ్ చంద్రకళ, నాయకులు శ్రీను, రమేష్ లు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

**మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు!!**

**ఎంపీ డా. కడియం కావ్య**



**ప్రభాతవార్త సుబేదారి:**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, రీగీదీతి చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారు, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ని జు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో త్రాగు సాగునీరు ఇబ్బందులను పరిశీలిన

**మండల పార్టీ అధ్యక్షుడు ఈదల కంటే రవీందర్ రెడ్డి**

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 23** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం, కేశవపురం గ్రామంలో వేసవి కాలం సమీపిస్తున్న తారుణ్యం లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా, ముందస్తుగా చర్యలు చేపడుతూ గ్రామస్తులతో కలిసి గ్రామంలో పర్యటించి,వారి సమస్యలు అడిగి తెలుసు కుని,త్రాగునీటి సమస్యను పరిష్కరించిన.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందున, గ్రామస్తుల త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి, గ్రామంలో పర్య టించామని, అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా,సాగు భూమికి నిరంధించ ాడానికి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు, చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు,ఏ సమస్యలున్న నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి,తెలియపరచాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అందరూ అవగాహన కలిగి ఉండా లని,అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు, ఛీలుముల రాజశేఖర్ గ్రామ పార్టీ నాయకులు కోసన సోమిరెడ్డి, గాజుల నరేందర్, గర్వందుల భాస్కర్ మరియు స్థానిక యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కౌషిక్ రెడ్డి ఖబడ్దార్...
## సీతక్కని విమర్శిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి



**ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :** అసెంబ్లీలో మంత్రి సీతక్క గురించి తప్పుడు కూతలు కూసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నివాసాన్ని మంత్రి స్వంత నివాసంగా వర్ణిస్తూ, సీతక్క పై తప్పుడు కూతలు కూసే ముందు నీ గత చరిత్ర ఏందో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ఇప్పటి వరకూ నియోజకవర్గ ఎమ్మెల్యే నివాసానికి వెళ్లకుండా ప్రజాస్వామ్య విలువలు పట్టించకుండా ప్రజా స్వామ్యాన్ని అవహేళన చేసిన వ్యక్తి కౌషిక్ రెడ్డి అని ధ్వజం ఎత్తారు. మహిళలంటే గౌరవం లేని మూర్ఖుడు కౌషిక్ రెడ్డి అని, నాడు మహిళ గవర్నర్ గా ఉన్న సౌందరజన్ గారి పట్ల అసభ్యంగా మాట్లాడిన మూర్ఖుడు కౌషిక్ రెడ్డి అని వారు అన్నారు. మహిళల పట్ల గౌరవం లేని వ్యక్తికి రాజకీయాల్లో, అసెంబ్లీలో ఉండే హక్కు లేదని విమర్శించారు. పైసల అహంకారంతో కౌషిక్ రెడ్డి గెలిస్తే, ప్రజా బలంతో మా సీతక్క గారు గెలిచారాని అన్నారు. కౌషిక్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకోని వెంటనే క్షమాపణలు చెప్పాలని లేని యెడల రాబోయే రోజుల్లో మహిళలే తగిన బుద్ధి చేప్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

## గుత్తి కోయలకు అండగా ఉంటాం

ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ.



**మంగపేట మార్చి23, ప్రభాతవార్త.** వలస వచ్చి నివాసం ఉంటున్న గుత్తి కోయ గ్రామాలకు సోలార్ లైట్లు ,నిత్యవసర వస్తువులు , దుస్తులను అది వరం, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పంపిణీ చేశారు.వలస గుత్తి కోయ గ్రామాలైన ముసలమ్మ గుట్ట 60 కుటుంబాలు, ప్రాజెక్ట్ నగర 22 కుటుంబాలు,శాంతినగర్ 18 కుటుంబాలు,కేశవాపూరం 20 కుటుం బాలు పాలాయగూడెం18 కుటుంబాలు, రాళ్లగుంపు 20 కుటుంబాలు, ఎస్టి కాలనీ 4 కుటుంబాలు,రాబిన్ ఫుడ్ ,సిజెఐ వాళ్ల సహకారంతోటి ఈ ఆరు వలస గుత్తి కోయ గ్రామాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివం ఉపాధ్యాయ మాట్లాడుతూగ్రామాల్లోని ప్రజలు ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించ కూడదు అనిఏటువంటి సాయంకావాలన్నా పోలీస్ వాళ్ళని ఆశ్రయించాలనిఎవరైనా కొత్త వాళ్ళు వస్తే పోలీస్ వారికి తెలియజేయాలని మిర్చి కూలీల ముసుగులో మావోయిస్టులు గ్రామాలకు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్ వారికి వారి ఉనికిని ముందే తెలియజేయాలని అటువంటి వారికి ఆశ్రమం కల్పించకూడదని హెచ్చరించారు ఎవరైనా ఆశ్రయం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నగరం సిఐ శ్రీనివాస్ మంగపేట ఎస్సై టీ వీ ఆర్ సూరి,సురేష్ రాబిన్ హుడ్, సిజెఐ సిబ్బంది,ట్రైన్ ఎస్సై లు మహేష్ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి టీవీ కెమెరాలు
## నేరాల నియంత్రణలో కీలకం



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ పేర్కొన్నారు. పసర చౌరస్తాలోని తెలంగాణ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో ఇవి ఉండటం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు, ప్రజల భద్రతను మరింత మెరుగుపరచేందుకు వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి“ అని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, యువత ఈ కార్య క్రమానికి సహకరించడంతో పాటు భద్రతను పెంపొందించే దిశగా భాగ స్వామ్యం కావాలని ఎస్సై కమలాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ కాంప్లెక్స్ వ్యాపారులు అశోక్ పటేల్, సదానందం, శ్రవణ్, సురేష్, తిరుమల్ పాల్గొన్నారు.

## లక్నవరం సరస్సు వద్ద సందడి



గోవిందరావుపేట ప్రభాతవార్త. గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సు వద్ద ఆదివారం సందడి నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రాముఖ్యత పొందిన అతి ముఖ్యమైన పర్యాటక కేంద్రాలలో ఒకటి లక్నవరం సరస్సు,ఆదివారం నాడు సెలవు దినం కావడంతో పర్యాటకులు ఎక్కడెక్కడ నుండో వచ్చిన పర్యాటకులు లక్నవరం సరస్సును తిలకించి పకృతి లో, సేద తీరుతూ, సరస్సులో బోటు షికారు చేస్తూ ఆనందంగా ఎంతో ఉల్లాసంగా కుటుంబంతో సంతోషంగా గడిపినారు. చిన్నపిల్లలు పార్కులో ఆట వస్తువులతో ఆడుకుంటూ కేరింతలు కొట్టారు. ఎండాకాలం సైతం లెక్కచేయకుండా, సుదూర ప్రాంతాల నుండి లక్నవరం సరస్సును తిలకించడానికి వచ్చిన పర్యటకులు లక్కవరం సరస్సు ఎంతో బాగుంది అని, సరస్సు వద్ద, ఫ్యామిలీ తోటి గడపడం ఎంతో సంతోషంగా ఉందని పర్యాటకులు ఆనందం వ్యక్తపరిచినారు.

## మృతుని కుటుంబానికి అండగా


మంగపేట మార్చి23, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని మృతుని బాలన్న గూడెంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన దన్నురు పోతురాజు కుమారుడు అయిన దన్నూరు సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ బాలన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు పోదెం రాంబాబు ఆధ్వర్యంలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ వీరు మృతుని కుటుంబానికి 12,500 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బాలన్నగూడెం గ్రామ ప్రధాన కార్యదర్శి చెన్నూరి సాంబయ్య యాలం లక్ష్మీనారాయ కల్తీ శ్రీను మోడెం ఈశ్వర్ యాలం లక్ష్మీపతి జనగం చుక్కయ్య దంతనపల్లి నరేందర్ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ దంతనపల్లి నరేందర్ సోషల్ మీడియా వారియర్స్ యలం శ్రీను పాయం చంద్రావు పూజారి సతీష్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నార

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ములుగు జిల్లా మెపా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేందర్, శ్రీనివాస్

ములుగు, మార్చి 23, ప్రభాతవార్త :



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ వ్యవస్థాపకుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మరియు వివిధ జిల్లా నాయకులు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాసులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ జ్ఞానేశ్వరన్నకు వారు శాలువా కప్పి సత్కరించారు. ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ రెడ్డి శ్రీనివాస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజు కులస్తుల ఉద్యోగ వృత్తి దారుల హక్కుల సాధనకై పోరాటం చేసేందుకు మెపా ఆవిర్భ వించిందని అన్నారు. రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా హనుమకొండకు వచ్చి ముదిరాజుల సమస్యలు తెలుసు కొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న జ్ఞానేశ్వర్ అన్నకు ముదిరాజులు ఎంతగానో రుణపడి ఉంటారని వారన్నారు.

# ములుగు వార్త

## భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం.

డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్



**ములుగు, మార్చి 23, ప్రభాత వార్త :** 23 మార్చ్ ఆదివారం కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది తరువాత స్థానిక బీసీ హాస్టల్ లో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ జక్కుల శరత్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రజలు పరాయి దేశ పాలనలో నలిగిపోవడం చూసి అతి చిన్న వయసులో స్వాతంత్ర సంగ్రామం లో అడుగు పెట్టి దేశ ప్రజలు బానిస సంకెళ్ళ విముక్తి కోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు , సుక్ దేవ్, వారి ఆశయాల బాటలో నడుస్తూ అనుక్షణం విద్యార్థుల సమస్యలపై మరియు సామాజిక అసమానతల పై పోరాడుతామని డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు మరియు విద్యార్థులు వారి హక్కులను తెలుసుకొని ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని ఆయన అన్నారు .ఈ కార్యక్రమం లో ములుగు మండల కమిటీ సభ్యుడు వరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు నీడనిస్తున్న చలువ పందిళ్లు,,!!

సౌకర్యాల చేయుతగా దేవాదాయ అధికారులు,
ఉప శమనం పొందుతున్న భక్తులు,



మేడారంలో కొనసాగుతున్న మొక్కులు.

**తాడ్వాయిప్రభాతవార్త(మార్చి23)** కోరినకోర్కెలు తీర్చే సమ్మక్క సారలమ్మల చెంతకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఎండతీవ్రత బాగా ఉంది. భక్తులు ఇబ్బందిపడకుండా దేవాదాయ అధికారులు చర్యలు చేపట్టారు దేవతల గద్దేల ఆవరన అంతాపందిళ్లు ఏర్పాటు చేయించారు. ఎంతమంది భక్తులు మొక్కుల కోసంవచ్చినా మొక్కుల అనంతరం ఆచలువ పందిళ్ల కిందకూర్చోని సేదతీర్చు కుంటున్నారు. అంతేకాకుండా దాహంతో అలమటించ కుండా చల్లని నీల్లసౌకర్యాన్ని కూడ కల్పించారు. భక్తులకు ఏలోటు లేకుండా దేవాదాయ ఈ ఓ ఆదేశాల మేరకు సిబ్బంది క్రాంతి కుమార్, రాజేశ్వరరావు,రఘుపతి, ఎల్లవేళల గద్దెల వద్ద ఉండిసేవలు అందిస్తున్నారు. మధుకర్, బాలకృష్ణ, వీరన్న, సంపత్, వేసవి ఎండలకు భక్తులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలను కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు అంటున్నారు. మినిమేడారం ముగిసినా, భక్తులరాక ఇంకాకొనసాగుతుంది. కానుకలు మాత్రం గతం కంటే ఈసారిపెరిగే అవకాశం ఉందంటున్నారు. గతంతో పోల్చితె ఈసారి జరిగిన మినిజాపరకు ముందుగా భక్తల రద్దీ ఉంది. జాతర అనంతరం కూడా కొనసాగడం విశేషంగా ఉందంటున్నారు. ఏది ఏమైనప్పటికి దేవాదాయ మేడారం అధికారులు సౌకర్యాల కల్పనలో ఈసారి మందస్తుగా ఉన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక" కార్యక్రమం

*ఏటూరునాగారం రూరల్,మార్చి 23, ప్రభాత వార్త :*

భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీని ద్వారా కేసారి ఎన్నికలు జరిగితే ఆదేశం ఆర్థికంగా అభివృద్ధి పరంగా ప్రజాధనం వృధా జరగదని పరిపాలన సైతం వేగంగా జరుగుతుందని ప్రభుత్వ అధికారులు సైతం ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు సైతం ఇలాంటి డబ్బు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకుంటారని దీనివల్ల సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటారని మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికను స్వాగతించి మండల స్థాయిలో బూతు స్థాయిలో విస్తృత ప్రచారం చేసి పార్టీలకు అతీతంగా యువకులను మేధావులను బాగాసామ్యం చేసుకొని వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని ప్రజలందరికీ వివరించాలని చెప్పడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ జినుకుల కృష్ణకర్, మండల ఇంచార్జ్ భర్త పురం నరేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత, జిల్లా గిరిజన మోర్చా గండ పెల్లి సత్యం, అధ్యక్షులు ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సత్యనారాయణ, మండల కన్వీనర్ కందడి ఎలేందర్ రెడ్డి, కో కన్వీనర్ కర్ణ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్, సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య, మండల యువమోర్చ మండల అధ్యక్షులు రాకేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సమ్మన్న, కార్యదర్శి నరాల రవి, మండల గౌరవ సలహాదారులు బొల్లె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



గోవిందరావుపేట మండలంలో ఆదివారం లక్నవరం సరస్సు నందు ములుగు పరపతి సంఘం 26వ వార్షిక సర్వసభ సమావేశం అధ్యక్షుడు సామల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా సామల మోహన్ రావు మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా ములుగు సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగనది. దీనికి ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్ చంద్రమోళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్ రావు కార్యదర్శిగా ఎన్ చంద్రమోళి కోశాధికారిగా ఆడెపు రాజు ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్, సబ్బాని రవీందర్ సహకోశాధికారిగా కొండ యుగంధర్ డైరెక్టర్గా ఈర్స వడ్ల రాజమోళి, అంకం సాంబయ్య, ఇంజపూరి వెంకట్, మామిడాల కోటయ్య, బంక మార్కండేయ గౌరవ సలహాదారులుగా కొండి సదానందం చేరాల రాజలింగం, గుర్రపు శ్రీధర్, ఇంజపురి నరసింహారావు ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా కందగట్ల సారయ్య ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే మార్త రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయించినారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామల మోహన్ రావు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ములుగు పద్మశాలి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, దుంపెల్లిగూడెం, పసర, బుస్సాపూర్, లక్నవరం, మరియు చల్వాయి గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారుల వివరాలు 1వేల్పుల లోకేష్ (35,000/)రూపాయలు దుంపెల్లిగూడెం గ్రామం, 2ఎడ్ల సంపత్ రెడ్డి (55,000/) రూపాయలు బుస్సాపూర్ గ్రామం, 3 ఉష మద్దినేని (60,000/) రూపాయలు పసర గ్రామం, 4 కె. సాంబశివ రావు (60,000/)రూపాయలు లక్నవరం గ్రామం, 5 అక్కినపెల్లి రేణుక (32,500/) రూపాయలు గోవిందరావుపేట గ్రామం, 6మోపిదేవి ప్రసాద్ (23,000/)



రూపాయలు పసర గ్రామం, 7 దమ్మయి సతీష్ (60,000/) రూపాయలు పసర గ్రామం, 8.సామ శ్రీనివాస్ (17,000/)రూపాయలు చల్వాయి గ్రామం, 9.బేతి స్వాతి (26,500/) రూపాయలు బుస్సాపూర్ ,గ్రామం మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు 3,69,000/ రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జెట్టి సోమయ్య, కణతల నాగేందర్ రావు, జంపాల ప్రభాకర్, పెండెం శ్రీకాంత్, జంపాల చంద్రశేఖర్, మద్దాల నాగమణి, సూదిరెడ్డి జయమ్మ, భూక్యా రాజు, వెంకటేశ్వర్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్తకు పార్టీ చేదోడు వాదోడుగ నిలుస్తుంది

*.తాడ్వాయి(ప్రభాతవార్త(మార్చీ23)*

ప్రతీ కార్యకర్తను పార్టీ కాపాడు కుంటుందని జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మేన్ బానోత్ రవిందర్ నాయక్ అన్నారు. యుత్ కాంగ్రేసు మండల ప్రసిడెంట్ కోడీసతీష్ కుమార్ ఆద్వర్యంలో గ్రామ, మండల, జిల్లా, స్తాయి నాయకూలు కాటాపురం పక్కనె గల ఐలాపురం గ్రామస్థుడు శనగరపు చిరంజీవి తల్లి అనారోగ్యానికీ గురై మృతిచెందింది. ఈవీషయం తెలుసుకున్న కాంగ్సేసు పార్టీనాయకులు, కార్యకర్తలు చిరంజిని కుటుంబాన్ని సందర్సించి పరమార్సించారు. ఈసందర్బంగా గ్రంథాలయ సంస్థచైర్మేన్ మాట్లాడారు ప్రతీకార్యకర్తను పార్టీ కంటికి రెప్పవలె ఆదుకుంటుందని తెలిపారు. అధైర్యపడవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలొ నాయకులు మద్దూరిరాములు ములుగు మండల అద్యక్షులు చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల భరత్ కుమార్, జిల్లానాయకులు లక్కి, ములుగు పట్టణ యూత్ కాంగ్రేసు అద్యక్షులు అభినయ్ చారీ, మాజి సర్పంచు ముజాఫర్ హుస్సేన్, యాత్ కాంగ్సేసు ప్రదానకార్యదర్సి మగ్రినరేష్, మాజిసర్పంచు నరసింహస్వామి. పల్నాటి సత్యం, మద్దూరిరాములు, ఒర్సు రామారావు, కన్నమల్లశీను, తోటసత్యం, మేడిశెట్టిపుల్లయ్య, మేడిశెట్టి ఆనందం, కూరరాజు, పల్నాటిసంపత్, మద్దూరిరాజు, నామనిశంకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి

...మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఏటూరునాగారం రూరల్,మార్చి 24, ప్రభాతవార్త :** మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్స వడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. లబ్ధిదారుల వివరములు :1. మంతెన రమాదేవి22500/, 2. జాడి పుల్లయ్య 60,000/, 3. బండారి రాము 21000/, 4. రమేష్ కనకాల60000/, 5. బాస రాజ్ కుమార్60000/, 6. మునిగాల సుమలత27000/, 7. పెండ్యాల స్వరూప 16000/, 8. చెరుకు నరేష్30000/, 9. కొండగొర్ల సమ్మక్క20500/గల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్స వడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, చేల వినయ్, వంగపండ్ల రవి, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, వీసం నర్సయ్య, శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో "వన్ నేషన్ వన్ ఎలక్షన్ " కార్యక్రమం..

*ఏటూరునాగారం రూరల్,మార్చి 23, ప్రభాతవార్త :*



తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ములుగు, ఏటూరునాగారం కళాశాల విద్యార్థులు రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించినటువంటి "వన్ నేషన్ వన్ ఎలక్షన్" అనే యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చీఫ్ గెస్ట్ ఆఫ్ ప్రొఫెసర్ టి ప్రతాప్ రెడ్డి, గెస్ట్ ఆఫ్ హానర్ ప్రొఫెసర్ వి రామచంద్రం రిజిస్టర్, ప్రొఫెసర్ టీ మనోహర్ ప్రెసిడెంట్ ఆఫ్ ఈవెంట్, ప్రొఫెసర్ ఇస్తరి డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ, డిడి ఓ శ్రీనివాస్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ మమత, డాక్టర్ టి రాధిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, నేషనల్ అవార్డ్స్ పరశురాం, శ్రీధర్ ప్రొఫెసర్ హరిప్రసాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, ప్రిన్సిపల్ డాక్టర్ డి శ్రీవాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ రాధిక, మంజుల, శ్రావణి, కళాశాల నుండి 21 స్టూడెంట్స్ పాల్గొన్నారు. వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

# అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ.13.35 కోట్లతో గణపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**రూ.6,91,26,525 విలువైన జంబో చెక్కును మహిళా సంఘాలకు అందజేత**



*గణపురం మార్చ్ 23 ప్రభాతవార్త*

అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుడిగాలి పర్యటన చేశారు. రూ.13.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం గ్రామ పంచాయతీ లో రూ.6,91,26,525 విలువైన జంబో చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా మొదటిసారి మహిళా సంఘాలకు రుణ భీమా, ప్రమాద భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.మైలారం ఎస్సీ కాలనీలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.300 లక్షలతో పీడబ్ల్యుడి రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గాంధీనగర్ లో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కర్కపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ,లక్ష్మారెడ్డిపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గణపురం లో రూ.40.50 లక్షలతో ఎస్సీ కాలనీ మరో రూ.19.50 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బుద్దారం లో రూ.72 లక్షలతో సైడ్ డ్రైనేజీ, రూ.200 లక్షలతో బుద్దారం నుండి పొట్టిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.సీతారాంపూర్ లో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అప్పయ్యపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగరంపల్లి లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ధర్మారావుపేట లో రూ.5 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పరుశురాంపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.జంగుపల్లి లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ మరియు ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రవినగర్ లో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బస్వరాజుపల్లి లో రూ.10 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చెల్పూరు లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.శంఖుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ద్వేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. బీసీ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నరలోపే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు

## అంగన్వాడి సెంటర్లలో విద్యుత్ అందించాలి

**-విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బందులు పడుతున్న చిన్నారులు,గర్భిణిలు**

*కురవి,మార్చి23,ప్రభాతవార్త:*



కరెంట్ కనెక్షన్ లేక ఆగిఉన్న ఫ్యాన్

కురవి మండలకేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలకేంద్రంలోని అంగన్వాడి 2,3సెంటర్‌లలో విద్యుత్ కనెక్షన్ లేక చిన్నారులు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్వాడి సెంటర్‌లలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గతంలో అంగన్వాడి టీచర్లు దడిగల అరుణ, భద్రకాళిలు సంబందిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్‌లు శిథిలావస్థకు చేరుకున్నాయని ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కు మంటూ జీవించాల్సి వస్తుందన్నారు. కరెంట్ లేకపోవడంతో ఆరుబయట విద్యార్థులకు భోజనం పెడుదామంటే కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎప్పుడు ఎం జరుగుతుందోనని పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామన్నారు. దాతలు ఎవరైనా ఉంటే అంగన్వాడి సెంటర్‌లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారితో పాటు తల్లిదండ్రులు, గర్బిణి స్త్రీలు విన్నవించుకున్నారు.



అంగన్వాడిలో ఆరుబయట కూర్చొబెట్టిన దృశ్యం

## రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ

*నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త*

రేపటి నుండి 25, 26, 27 తేదిలలో మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర స్థాయి రైతు ఉత్తిదారు సంఘాల మేళ జీఎం కన్వెన్షన్ హాల్ నక్కలగుట్ట రోడ్, రంగసాయిపేట, వరంగల్ నందు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని నర్సంపేట మండల వ్యవసాయ అధికారి టీ.కృష్ణకుమార్ అన్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల యొక్క ఉత్పత్తులకు సంబంధించిన ప్రదర్శన స్టాల్స్ వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వివిధ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కంపెనీల యొక్క ఉత్పత్తులు, వివిధ రకాల వ్యవసాయ అనుబంధ పరికరాలు, పనిముట్ల యొక్క ప్రదర్శన స్టాల్స్ ప్రదర్శిస్తారన్నారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందేటువంటి వివిధ బ్యాంకు లింకేజి పథకాలు, వివిధ నిష్టాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం అందరు రైతులకు అందించబడుతుంది కాబట్టి ఈ సదవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వారు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన 13వ వార్డుకు చెందిన బిజెపి కార్యకర్త ఆవుల ప్రవీణ్ కుటుంబ సభ్యులను బిజెపినాయకులు పరామర్శించి బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డా.కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్‌కుమార్, కనుక గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రీడింగ్ చెక్కర్స్ కమిటి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్‌నాయక్

*చెన్నారావుపేట, మార్చి 23, ప్రభాతవార్త*



వైద్య ఆరోగ్య శాఖలో బ్రీడింగ్ చెక్కర్స్(దోమల మందు పిచికారి) కమిటి సభ్యులంతా ఆదివారం నూతన జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వీరంతా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తాత్కలిక సిబ్బందిగా పనిచేస్తూ ప్రభావిత ప్రాంతాల్లో పిచికారి పనులు చేపడుతుంటారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడిగా చెన్నారావుపేట మండలం శంకరంతండాకు చెందిన భూక్య శ్రీనివాస్‌నాయక్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా లింగంపెల్లి మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ రామ్‌చందర్‌లు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా బాదావత్ భద్రయ్య, జన్ను సరిత, చిన్నపెల్లి దేవేందర్, డోలె నాగేశ్వర్‌రావు, గట్ల రాజ్‌కుమార్, చిర్ర రాజు, మంత్రి చాణిక్యలు ఉన్నారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కమిటి సభ్యులంతా ఐక్యతను చాటుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అలాగే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక చేయడం పట్ల ఆయన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగదీష్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజ్

*రఘునాథపల్లి, మార్చి 23 పభాతవార్త :*

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి తండ్రి మృతిచెందగా ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్.నాగరాజు లింగాల జగదీష్‌చందర్ రెడ్డిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో కోళ్ల రవి గౌడ్, కొమురెల్లి, శివరాత్రి కొమురయ్య, కొలిపాక మల్లేష్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, ఆలేటి సిద్దేశ్, లక్ష్మామారెడ్డి తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

### టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భగత్ సింగ్, రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగాటి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి భోగెశ్వర్ మాట్లాడారు తన చిన్నతనం లోనే దేశ స్వాతంత్ర్య కోసం కలలు కని, దేశాన్ని బ్రీటీషు పాలన నుండి విముక్తి చేయాలనే లక్ష్యంతో సాయుధ పోరాటం చేసిన దేశ భక్తుడు, స్వాతంత్ర్య సమరయోధుడైన లాలా లజపతి రాయ్ ను దుర్మారంగా హింసించి చంపిన బ్రిటిష్ అధికారులపై చేసిన దాడిలో భాగంగా ఒక పోలీస్ అధికారిని హత్య చేసి పార్లమెంట్ పై బాంబు దాడి చేసినందుకు గాను బ్రిటీష్ ప్రభుత్వం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను ఉరిశిక్ష వేసి చంపివేసారని, మార్చి23. 1931నాడు ఈ సంఘటన జరిగిందని తన 23 ఏళ్ల వయసు లో దేశం కోసం ప్రాణాలర్పించిన ఈ ముగ్గురి దేశభక్తి అనన్య సామాన్యమని, వీరి స్ఫూర్తి తోనే మనం స్వాతంత్ర్యం సారధించుకున్నామని, భగత్ సింగ్ ఆశయాలు నేరవేర్చటానికి అందరం కృషిచేయాలని పిలుపు నిచ్చారు. జిల్లా అవ్రుదులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకోవాలని, వారి అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధి కారకు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, జిల్లా కార్యదర్శులు , సురేశబాబు, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్ మండల బాధ్యులు పి. మల్లికార్జున్ డి. రమేష్,ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటి ఎన్నిక

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీఅధ్యక్షునిగా ఈ.వి. శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రోజున కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20252030 అయిదేళ్ళ పదవీకాలానికిగాను సంఘ సభ్యులందరి ఆమోదం హర్షధ్వానాల మధ్య నూతన అధ్యక్షుడిగా ఈ.వి. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శిగా మేకల అక్షయ్ కుమార్, కోశాధికారిగా పడిశాల ఆనంద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నిక ప్రక్రియ నిర్వాహకులు, సంఘ సీనియర్ సలహాదారులు సుధాకర్ రెడ్డి, టీ ఎన్ స్వామి, ఎం. ప్రకాష్, రామ్ బ్రహ్మం, కొండల్ రావు, రాఘవులు, ఎల్లయ్య, ఉమేందర్, జగన్నాథ్ రెడ్డి ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఈ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 70 సంవత్సరాల ప్రభుత్వ సాంకేతిక కళాశాలకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని, తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించి పూర్వ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రధానకార్యదర్శి అక్షయ్ కుమార్ మరియు నూతన పాలకవర్గం తో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సంఘ సభ్యులకు, ఎన్నికల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, రాజ్ కుమార్, భిక్షపతి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఎం. మహేందర్, ఈ. శ్రీనివాస్ రావు, భిక్షపతి , వసంత్ కుమార్, మధు, అజీజ్, జయశ్రీ, శ్రీవిద్య, గిరివర్మ, దొడ్డిపల్లి కుమార్, శ్రీకాంత్, భూమేష్, విఘ్నేష్, రాకేష్, పూర్ణచందర్, రమేష్, ఆరిఫ్ తదితరులు హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పన్ను వసూళ్ల తీరును పరిశీలించిన కమిషనర్

### ఆకస్మికంగా తనిఖీల ద్వారా పన్ను వసూళ్ల పరిశీలన

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ పరిధిలో పన్నుల చెల్లింపుల తీరును ఆదివారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి పన్నులు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. పన్నుల చెల్లింపునకు ఈ నెల చివరి తేదీ గడువు ఉన్న నేపథ్యం లో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలన్న సి డి ఎం ఏ ఆదేశాల మేరకు నగరం లోని మండి బజార్ వరంగల్ చౌరస్తా స్టేషన్ రోడ్ హంటర్ రోడ్ ఖాజీపేట ప్రాంతాల్లో పన్ను వసూళ్ల తీరును కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి కాజీపేట సర్కిల్ పరిధిలో 6 కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్ల తీరును పర్యవేక్షించడం జరుగుతుందని ప్రాపర్టీలు చెల్లించని బడా బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందించడం జరిగిందని పన్నులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని చాలా కాలం నుండి పన్నులు చెల్లించని గృహ యాజమాన్యాలకు నోటీసులు అందజేయడం జరిగిందని అయినను పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు అందజేసి ఆస్తులు జప్తు చేస్తామని కావున ప్రజలు బల్దియాకు సహకరించి నిర్దిష్ట గడువులోగా పన్నులు చెల్లించాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు. ఈ క్రమం లో కమర్షియల్ దుకాణ యాజమాన్యాల నుండి రూ. 1 లక్ష 57 వేలు వసూళ్లు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎంహెచ్ఓ డా. రాజేష్ పన్నుల అధికారి రామకృష్ణ శానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను ఆర్ ఐ లు లింగమూర్తి సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరుకల నాంచారమ్మ తొమ్మిదవ జాతరను ఘనంగా జరుపుకోవాలి

### తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని రామంజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. ఆదివారం మండలంలోని రామంజాపూర్ గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివలింగాలను పరిశీలించారు. అనంతరం నాంచారమ్మ దేవాలయంలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. 800 సంవత్సరాల క్రితం నాంచారమ్మ పంచకూటాలయాన్ని రామంజాపూర్ గ్రామ పరిధిలో పొలాల మధ్య గుడిని నిర్మించారు. ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు, రైతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఇప్పుడు ఆ గుడి అక్కడ నుండి తీసేసి శిల్పాలను ఎక్కడెక్కడో పడేశారని ఆ శిల్పాలను తీసుకువచ్చి వెంటనే గుడిని నిర్మించి గుడి చుట్టూ కాంపౌండ్ వాల్, శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మా కుల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంతంలో ఎరుకల కులస్తులు అంగరంగ వైభవంగా 8 సంవత్సరాల నుండి జాతర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు కేతిరి రాజశేఖర్, ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతురి సుభాష్, అంగిడి ప్రశాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మానుపాటి రమేష్, పాలకుర్తి శ్రీనివాస్, ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, కరీంనగర్ జిల్లా కూతాటి శ్రీనివాస్, మానుపాటి మల్లేష్, మంచిర్యాల జిల్లా దుగ్యాల బాబు, లోకిని రవి, చిట్యాల దుగ్యాల రమేష్, ప్రభాకర్ పాలకుర్తి పోషయ్య, రేగొండ మల్లయ్య తదితరులు ఉన్నారు.

# వరంగల్ వార్త

## పన్నులు చెల్లించండి నగర అభివృద్ధికి సహకరించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే

### బల్దియా ఈ సేవా కేంద్రాలు, వివిధ సామాజిక ఆర్థిక చెల్లింపు మాధ్యమాల ద్వారా పన్నులు చెల్లించవచ్చు.

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటన లో నగర ప్రజలను కోరారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరపు పన్నులు చెల్లించడానికి కేవలం 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నగరావాసుల సౌకర్యార్థం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లో ఉన్న 10 ఈసేవా కేంద్రాలైన కాజీపేట సర్కిల్ కార్యాలయం, సుబేదారి వాటర్ ట్యాంక్, హన్మకొండనక్కలగుట్ట వాటర్ ట్యాంక్, హన్మకొండఅశోకా హోటల్ ఎదురుగా గల మీ సేవా కేంద్రం, హన్మకొండ నయీంనగర్ , హన్మకొండబల్దియా ప్రధాన కార్యాలయం, వరంగల్ పోచమ్మమైదాన్ ఈ సేవా, వరంగల్కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం, వరంగల్హెడ్ పోస్టాఫీసు, వరంగల్కరీమాబాద్ ఈ సేవా కేంద్రం, వరంగల్ లతో పాటు మై జీ డబ్ల్యు ఏం సి యాప్ ద్వారా గాని www.gwmc.gov.in ద్వారా గాని శీఖి కోడ్ ద్వారా గాని మీ సమీపం లో గల మీ సేవా కేంద్రాల్లో, వార్డ్ ఆఫీసర్లకు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. సుధీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీసు లు అందించి ఆస్తులను జప్తు చేస్తున్నామని, రెసిడెన్షియల్ , కమర్షియల్ పన్ను చెల్లింపు దారులు వెంటనే పన్నులు చెల్లించాలని, లేనిచో ఆస్తుల్ని సీజ్ చేస్తామని ఈ సందర్భం గా కమిషనర్ హెచ్చరించారు.

## నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

### బీఎస్పీ నియోజకవర్గ.ఇన్చార్జి పంచి మాట్ల రవీందర్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎండిపోయిన వరి మొక్కజొన్న పంటను బి ఎస్ పి పార్టీ నాయకులు పరిశీలించి ప్రత్యేకంగా రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ మాట్లాడుతూ . భూగర్భ జలాలు అడుగంటడంతో మండలంలో ని వివిధ గ్రామాలలో 30!! వరకు వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోవడం జరిగిందని అన్నారు మండల అధికారులు రెవెన్యూ అధికారులు . ఏవోలు ఏఈవో లు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎండిపోయిన పంటలకు ఎకరంకు 40 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, మొక్కజొన్న పంటలకు ఒక ఎకరంకు 30 వేల రూపాయలు ఇవ్వాలని బీఎస్పీ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు రైతులకు వ్యక్తిగత పంటల బీమా పథకం మండల యూనిట్ గ్రామాల యూనిట్ కాకుండా తక్కువ ప్రీమియంతో రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ఇన్సూరెన్స్ లాంటివి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారన్నారు . ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,తో పాటు జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేష్, మండల అధ్యక్షులు జూపాక శ్రీనివాస్, పార్టీ నాయకులు హనుమంతు, మల్లం విక్రం, కుమార్ రైతులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి

## -బీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి

జనగామటౌన్, మార్చి 23 పభాతవార్త : రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స అనేక ఇబ్బందులు, సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బీఆర్టీయు)రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి తెలిపారు. బీఆర్టీయు జనగామ జిల్లా అధ్యక్షురాలు కె. ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోని మినీ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి, జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్, జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం హాజరయ్యారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. వారి సమస్యల పరిష్కారంకోసం సెక్టార్ నాయకురాలు నుంచి మొదలు జిల్లాస్థాయి నాయకుల వరకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే గత సంవత్సరం జూలై 1వ తేదీనుంచి 65సంవత్సరాలు నిండిన వారు పనిచేయకుండా ఉన్నారని, వారికి ఎలాంటి రిటైర్మెంట్ బెనిపిట్స్ ఇవ్వక, వేతనం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐసీడీఎస్ ప్రారంభమైనప్పటి నుంచి తక్కువ చదువుతో కూడా ఉద్యోగంలో చేరిన వారు పోషన్ ట్రాకర్, ఎన్హెచ్టీఎస్ రెండు యాప్లలో సర్వీస్ ఆన్లైన్ చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని, ఒకే యాప్లో పనిచేసేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇటీవల ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన సందర్భంలో అంగన్వాడీ టీచర్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి చర్చించామని తెలుపుతూ బాధ్యతలు నిర్వహిస్తూనే హక్కులకోసం పోరాడుదాం అని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో జనగామ జిల్లా బీఆర్టీయు కు చెందిన అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు పాల్గొన్నారు.

## లక్షపుష్పార్చనలో ఉప్పలమ్మ అమ్మవారు

జనగామటౌన్, మార్చి 23 పభాతవార్త :



వార్షిక పూజలో భాగంగా ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని అమ్మబావి ప్రాంతంలోని ఉప్పలమ్మ దేవాలయంలో అమ్మవారికి లక్షపుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉప్పలమ్మ అమ్మవారికి లలిత సహస్రనామ సహిత లక్ష మల్లెపుష్పార్చన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వారణాసి పవన్శర్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కొండబోయిన రాములు, సిబ్బంది శేషి కుమార్, ఆంజనేయులు, శ్రీనివాస్, దామోదర్, మహేష్, సురేష్రెడ్డి, శోభ, సుగుణ, వరలక్ష్మీ, రమాదేవి, చంద్రకళ, రాధిక తోపాటు పెద్దఎత్తున మహిళా భక్తులు హాజరయ్యారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామటౌన్, మార్చి 23 పభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచలోగల జడ్పీ ఉన్నత పాఠశాల(బాలుర) 2016-17 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్తులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆనాడు విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అందరిని ఆహ్వానించారు. ఈసందర్భంగా గతస్మృతులను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆత్మీయ సమ్మేళనాలు కేవలం సంతోషాన్ని తెలియచేయడమే కాకుండా విద్యార్థులకు ఇబ్బందులు ఉన్నట్లయితే వారికి సహాయ సహకారాలు అందించే విధంగా ఉంటుందని పూర్వ విద్యార్థులు తెలియచేశారు. కార్యక్రమంలో విద్యార్థులు లైన కిరణ్, ఇందు, నరసింహులు, కార్తిక్, నరేందర్, రూప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసరస్వతి మాత 501వ మహాయజ్ఞం

నర్మెట, మార్చి 23 పభాతవార్త : నర్మెట మండల కేంద్రంలోని పంచఆలయాల ఆవరణలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి 501మహా యజ్ఞాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. సరస్వతీ తత్వ ప్రచార నిమిత్తం కీర్తిశేషులు అష్టకాల నరసింహరామ శర్మ స్థాపించిన శ్రీ సరస్వతిక్షేత్రం అనంతసాగర్ బ్రహ్మశ్రీ అష్టకాల మనోరశర్మ పర్యవేక్షణలో ద్వాదశ జ్యోతిర్లింగాలలో అష్టాదశ శక్తి పీఠాలలో దేశ విదేశాలలో 500యజ్ఞాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా, మెతుకు గుణవతి సత్తయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిలబడి ఉన్న అమ్మవారి విగ్రహానికి మండల పూజల అనంతరం ఆదివారం వేద పండితులచే గణపతిపూజ స్వస్తి వాచనము కలశ స్థాపనం దేవి చతుష్టోపచార సుహాసిని పూజలు ఉపాహారం మంత్రహవనం పూర్ణాహుతి ధార్మికోపన్యాసము తీర్థప్రసాదాల వినియోగం అనంతరం భోజన ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పారవెల్ల శ్రీధర్ శర్మ, గౌరభట్ల నాగరాజు శర్మ, మెతుకు స్వాతి, మధుసూదన్ మెతుకు లావణ్య లక్ష్మణ్ మెతుకు శివరంజనీ సిద్ధులు 500మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ

బచ్చన్నపేట, మార్చి 23 పభాతవార్త :



కొన్నె కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు సెవెల్లి సంపత్, కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె నరసింహ, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు జూకొంటి కిష్టయ్య, చేవెల్లి మధు, జయ మల్లేష్, చౌదరిపెల్లి శేఖర్, బండ చంద్రమోళి, మేకల మల్లేశం, బెజవాడి సిద్ధులు, ఐలయ్య శీను, నరసయ్య, చంద్రయ్య, రాజు, సురేష్, సతీష్, రమేష్ ,మహేష్, సంపత్, సిద్ది రాములు, అనిల్ తదిరులు పాల్గొన్నారు.

## యువత సమాజ సేవకు గుర్తింపు

తరిగొప్పుల, మార్చి 23 పభాతవార్త :



జనగామ, సిద్దిపేట జిల్లాలో వివేకానంద టీచర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న 14వ వార్షికోత్సవ సందర్భంగా సిద్దిపేట జిల్లా చేర్యాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిటువంటి వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ తక్కలపల్లి రవీందర్ చేతుల మీదుగా అక్కరాజుపలి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అసోసియేషన్ చేస్తున్న సేవలు గుర్తుంచి యువతను అభినందిస్తూ జ్ఞాపిక, 2025 బెస్ట్ యూత్ అవార్డును యూత్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెయిన్బోయూత్ అధ్యక్షుడు భోగం అనూప్, మాజి అధ్యక్షుడు అంకం రాజు, సభ్యుడు మంచినీళ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

## జమిలీ ఎన్నికలు దేశ ప్రగతికి సోపానాలు

తరిగొప్పుల, మార్చి 23 పభాతవార్త : తరిగొప్పుల మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించగా ఈకార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు రమేష్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే జమిలి ఎన్నికలే శరణ్యం అన్నారు. జమిలి ఎన్నికల వల్ల ప్రభుత్వానికి, పార్టీలకు ఆర్థికభారం తగ్గుతుందన్నారు. అనునిత్యం ఎన్నికలు జరగడం వల్ల అవినీతి పెరిగిపోతుందని, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకోసం ఎన్నికల వ్యవస్థను వాడుకునే ప్రమాదం ఉందని, వీటన్నిటికీ చరమగీతం పాడి ప్రజాస్వామ్య పరిరక్షణకై ఒకేదేశం ఒకే ఎన్నిక తీసుకురావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యాసంగిలో నీరు అందక ఎండిపోయిన వరి, మొక్కజొన్నకు తక్షణమే ఎకరాకు 50వేల చొప్పున రైతుల అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. జిల్లా కన్వీనర్ పజ్జురి లక్ష్మీనరసయ్య, ఐలోని అంజిరెడ్డి, మండల కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, కో కన్వీనర్ పబ్బోజు రామ్ బ్రహ్మాచారి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, పెదబోయిన రాజు, యాదవ్, జిలా సతీష్, చిలువేరు వెంకటేష్ గౌడ్, అరవింద్, కనకరాజు ,సుధాకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు .

## యాదవ సంఘం హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీలఎన్నిక

తరిగొప్పుల మార్చి 23 పభాతవార్త :



యాదవసంఘం హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరి రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అబ్దుల్నాగారంలో నూతన గ్రామకమిటీ ఏర్పాటు చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా కుంభం రమేష్, ఉపాధ్యక్షుడిగా నరాలకుమార్, జనరల్ సెక్రెటరిగా కాసాని గాలయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యాదవసంఘం హక్కుల పోరాటల కోసం కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా, మండల బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ శాఖ అధ్యక్షులు జల్తార్ మహేందర్, ఉపాధ్యక్షులు గొలుసుల శ్రీధర్ సభ్యులు మేకలరాజు, బుట్టి శ్రీశైలం, కాటం నరేష్, కాటం మల్లేష్, నారంగెల చంద్రం, కనకరాజు, అపరాపరాజు, కనకయ్య, సారయ్య, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

రఘునాథపల్లి, మార్చి 23 పభాతవార్త : రఘునాథపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎల్బీబీ ఫంక్షన్హాల్లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తుమ్మలపల్లి సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బచ్చు శ్రీనివాస్, కోశాధికారిగా పోకల హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా ఏదగాలని, అందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ మెంబర్ పోకల శివకుమార్ జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.






# భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

*నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త*

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హన్మకొండ శ్రీదర్‌లు అన్నారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. తదనంతరం హన్మకొండ కాలోజి కళాక్షేత్రంలో జరుగుతున్న (1970–2025) పనిచేసిన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనానికి తరళివెల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం భగత్



సింగ్, రాజగురుసుఖదేవ్ ఉరి కంభం ఎక్కారని వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో 1970వ సంవత్సరంలో అధ్యాయనం–పోరాటం, స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించింది అనే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్న నాయకులను పౌరులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని అన్నారు. నేటి యువతరం, విద్యార్థులు భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కోరబోయిన కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, అక్కపెల్లి సుధాకర్, ఇస్లావత్ నెహ్రూ, వంగ రమేష్, తాళ్ల సునిల్, పడిదం రాజేందర్, బానోతు లక్ష్మణ్‌నాయక్, బానోతు వీరన్న, పాలడుగుల కుమారస్వామి, రమేష్, కందికట్ల వీరేష్, నరేష్, మధూకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ అనుకూల వినాశకర విధానాలకు ఐక్య పోరాటాలే ప్రత్యామ్నయం

**-మత యుద్దోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

*నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త*

స్వేచ్ఛ స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉదృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో బైరబోయిన నర్సయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమవేశానికి ముఖ్య అతిథిగా పెద్దారపు రమేష్ హాజరై



మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్దాలను రెచ్చ గొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడి ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేలపి నియోజకవర్గల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడి ప్రభుత్వం తాపత్రయపడుతున్నాదని ఆందోళన వ్యక్తం చేశారు.

**-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా భగత్‌సింగ్ 94వ వర్ధంతి....**

విప్లవ వీర కిశోరాలు భగత్‌సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్, చొప్పరి పద్మ, పోలెపాక రాజు, జన్ను విజయ, కొ్ర బుచ్చయ్య, రాజేందర్, అజయ్, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీవో)ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

*ఖానాపురం, మార్చి 23, ప్రభాతవార్త*

భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీవో) కమ్యూనిటీ హాల్ భవనాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలో భగత్‌సింగ్ యూత్‌క్లబ్ నిర్వహించిన భగత్‌సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర





సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్ స్ఫూర్తితో ధర్మరావుపేటలో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ యూత్‌క్లబ్ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. భగత్‌సింగ్ యూత్‌క్లబ్ ఐక్యమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. భగత్‌సింగ్ యూత్‌క్లబ్ వారు ఐక్యమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి పనిచేస్తున్న కృషి నన్ను ఎంతగానో ఆకర్షించిందన్నారు. నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు వీరి అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీవో) 2020 సంవత్సరంలో మంజూరు చేయడం జరిగిందని 131 మంది సభ్యులతో క్రమశిక్షణతో ఐక్యతతో ఎఫ్‌పీవోను అభివృద్ధి చేస్తున్న వీరికి ధాన్యం కొనుగోలు కేంద్రం(పీపీసీ) కేంద్రాన్ని కూడా ఇవ్వడం జరిగింది, గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించి ఆర్థికంగా నిలబడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆధునికమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, రైతులు సమస్యంగా అభివృద్ధి చెందాలని స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబడడం మనకు ఎంతో గర్వకరాణం, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎఫ్‌పీవోలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నాబార్డ్ నుండి నిధులను తీసుకువచ్చి ప్రభుత్వలు ఆశించిన మేరకు సహకారం అందించకపోవడంతో కొన్ని సంఘాలు నిర్వీర్యమైనవి, భవిష్యత్తులో వీటిని భలోపేతం చేయాలని సూచించారు. భగత్‌సింగ్ యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భగత్‌సింగ్, యూత్ క్లబ్ నిర్వహకులను, గ్రామస్తులను అభినందించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీహనుమాన్ రైతు పరపతి సంఘం కమిటి ఎన్నిక

*ఖానాపురం, మార్చి 23, ప్రభాతవార్త*



శ్రీహనుమాన్ రైతు పరపతి, మార్కెటింగ్ సహాయ సహకార పొదుపు సంఘం 11వ వార్షిక సమావేశాన్ని రంగాపురం గ్రామంలో పాఠశాల ఆవరణంలో మీరాల సోమయ్య అధ్యక్షతన ఆదివారం ఎన్నుకున్నారు. గతంలో నిర్వహించిన లావాదేవీలను లాభ నష్టాలను 70మంది సభ్యులకు తెలియజేస్తూ రెండు సంవత్సరాల కొరకై ఎలక్షన్ ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తక్కలపల్లి బాబురావు, ఉపాధ్యక్షులుగా బందారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల నరేష్, సహాయ కార్యదర్శిగా మాచర్ల శ్రీనివాస్, కోశాధికారిగా ప్రొద్దుటూరి వాసుదేవ్, కార్యవర్గ సభ్యులుగా కంకెల వెంకన్న, తక్కలపల్లి సంపత్‌రావు, చిట్టబోయిన ప్రవీణ్, కూరెల్లి శరభయ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి కొనుగోలు కేంద్రంనకు ఎక్కువ ధాన్యం బస్తాలు సంఘం సెంటర్కు ఇచ్చినందువల్ల పది మంది రైతులను సన్మానించారు.

# గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న పూర్వవిద్యార్థులు

*నెక్కొండ, మార్చి 23, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1975– 76 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు 50 సంవత్సరాల అనంతరం సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. నాటి తీపి గుర్తు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు ఘటిక మల్లయ్య, అలాగే ప్రధానోపాధ్యాయులు కీ.శే.డింగిరి శ్రీనివాసచారి కుమారుడు శేషపవన్‌కుమార్ గురువర్యులు కీ.శే.కొడూరి రామదాసు కుమారుడు అశోక్‌కుమార్‌ను సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మనం చదువుకున్న పాఠశాలకు సహాయం చేద్దాం అనుకున్నారు. 65 సంవత్సరాల వయసులో దాదాపు ఈ కార్యక్రమానికి వేర్వేరు జిల్లాల నుండి 50మంది విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొక్కుల కృష్ణమూర్తి, చింతకింది అశోక్, ఎం.సంజీవరెడ్డి, గరికపాటి కృష్ణారావు, కోళ రాములు, నల్ల రాములు, పూర్వ విద్యార్థులు, చల్లా రఘోత్తమ్‌రెడ్డి, మదర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి

*నర్సంపేట, మార్చి 23, ప్రభాతవార్త*



డివిజన్‌లోని ఖానాపురం మండల పాత్రికేయుడు కొమురయ్య ఇటీవల మృతిచెందగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం నర్సంపేటలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కొమురయ్య మృతికి కారణాలు తెలుసుకొని మృతుని భార్య సునిత, కుమారులు రాహుల్, కుమార్తె నిహారికలను రేవూరి పరామర్శించారు. ఆయనతో పాటు పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు సంతోష్‌నాయక్, సతీష్‌లతో పాటు మరికొందరు ఉన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



*భూపాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త*

కార్మికుల ఆరోగ్యమే ధ్యేయంగా మేడ్ కవర్ హాస్పిటల్ వారిచే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజపల్లి సుధాకర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం అందరికీ ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు వారి ఆరోగ్యమే లక్ష ్యంగా మెడికవర్ హాస్పిటల్ వారిచే ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివిధ పనుల్లో పడి ఉరుకుల పరుగుల జీవితాలతో ప్రతి ఒక్కరు ఉండి వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని వారి యొక్క ఆరోగ్యమే ఆరోగ్య రక్షణ ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, డాక్టర్లు షఫీ పాలగిరి, డాక్టర్ శ్రవణ్ కుమార్ జోగు, టు ది ఎకో ప్రకాష్, పి ఆర్ ఓ రాజు, జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను వెంటనే రద్దు చేయాలి



*భూపాలపల్లి రూరల్, మార్చి 23, ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా వెలుస్తున్న కార్పోరేట్ సెలూన్లను వెంటనే రద్దు చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం భూపాల్ పల్లి పట్టణ అధ్యక్షులు పందిళ్ళ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాస్ రాజశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షులు కురిమిల్ల శ్రీనివాస్ లు కోరారు. జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ ప్రాంతంలో పింక్స్ ఇన్ బ్లూస్ బ్యూటీ పార్లర్ అనే పేరుతో కార్పొరేట్ సెలూన్ అండ్ పార్లర్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందనీ నిరసిస్తూ, జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, రాజశేఖర్ , కురిమిళ్ళ శ్రీనివాస్ లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన తాము అనాధికాలంగా వస్తున్న తమ కులవృత్తిని ఆధారంగా చేసుకుని జీవనాన్ని సాగిస్తూ ఉన్నామన్నారు. ఇప్పుడు వివిధ బ్రాంచెస్, కార్పొరేట్ సెలూన్ పార్లర్ ల పేర్లతో ఇష్టానుసారంగా షాపులు పెడుతూ మా కడుపు కొడుతూ మా జీవనాధారాన్ని మాకు, మా భవితరాలకు పూర్తిస్థాయిలో దూరం చేసే ప్రయత్నం జరుగుతుందనీ మండిపడ్డారు. ఆది వైద్యులు ధన్వంతరి వారసులమైన తాము ఈ సమాజంలో సామాజిక సేవ చేస్తూ ప్రతి ఇంట్లో జనన, మరణాలకు, మంచి, చెడుల కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలందరితో మమేకమై ఉంటున్న మమ్మల్ని కులవృత్తి నుండి వేరు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కావున వెంటనే ఈ బ్రాంచెస్ పార్లర్ పేరుతో నడుస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే తొలగించాలని లేనిచో ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధపడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా మా ఈ పోరాటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ సహృదయంతో తమను అర్థం చేసుకొని తమ న్యాయ పోరాటానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు ముల్కనూర్ బిక్షపతి, జిల్లా కోశాధికారి గిద్దమారిసుధాకర్, మండల అధ్యక్షులు మంతెన భూమయ్యా, ప్రధాన కార్యదర్శి గిద్దమరి రమేష్, కాకతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి వంగపల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## యువకులు ఉద్యమాల్లో ముందుండాలి భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన

*భూపాలపల్లి, మార్చి 23, ప్రభాత వార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో కాగడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుక. ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ లో మాట్లాడుతూ యువకులు ఉద్యమాల్లో ముందుండాలని భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం తన చిన్న వయసులోనే ఉరికొయ్యాలని ముద్దాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది విద్యార్థులను యువకులను దేశ స్వాతంత్రం కోసం చైతన్యపరిచి పేలని బాంబు బ్రిటిష్ పార్లమెంట్ వేసి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినాదలు చేసి పోలీసులకు లొంగిపోయి ఉరిశిక్ష గావించబడతాడని అన్నారు. ఉరికొయ్యాలని ముద్దాడుతూ తన స్నేహితులతో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవులు ముగ్గురు వీరమరణం పొందారు అని అన్నారు. దేశంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు భగత్ సింగ్ వారసులమంటూ ఫోటోలు పెట్టుకొని తిరుగుతూ అధికారంలోకి వచ్చాక భగత్ సింగ్ ను మర్చిపోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కాగడాల ప్రదర్శన కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీష్, శ్రీనివాస్, డోర్నలా తిరుపతి, అజయ్, రాజేశ్వర, సింహాద్రి, గోలి లావణ్య, వనిత, చందన, వెంకటేష్, చారి రవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత

*నల్లబెల్లి, మార్చి 23, ప్రభాతవార్త*



దేశ స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బానిసన అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని వారి ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ సెంటర్లో భగత్‌సింగ్ 94వ వర్ధంతి వేడుకలతో పాటు స్వాతంత్రోద్యమ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్, చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ భగత్‌సింగ్‌రాజగురు సుఖ్‌దేవ్ లాంటి నాటి యువ రత్నాలను వారి రచనలను స్ఫూర్తిగా తీసుకొని వాక్ స్వాతంత్రాన్ని పొందడంతో పాటు ఆ మహానుభావులను స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైనాల వీరస్వామి, సామల సునీల్, పరికి కోర్నెల్, జక్కుల రవి, బూస కుమారస్వామి, కోల లింగయ్య, మేడపల్లి లక్ష్మణ్, ఐలయ్య, దిండు బాబు, మనుగొండ బాబు, కనకం సాల్మన్, కొండి సదానందం, శంకర్, ఎన్నమల్ల భాస్కర్, రామ్, మేస్రీ, నానబోయిన నరేష్, బొడిగె దిలీప్, గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలి

*భూపాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సయ్యద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి శ్రామిక భవన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. భగత్ సింగ్ చిత్రపటానికి వెలిశెట్టి రాజయ్య పూలమాల వేశారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ప్రసంగించారు. కామ్రేడ్ బంధు సాయిలు మాట్లాడుతూ,భారతీయుల హృదయాలను ఉత్తేజపరచిన విప్లవకారుడు భగత్ సింగ్.1931 మార్చి 23 నాడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ కు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసింది. నిరంతర అధ్యయనశీలురైన ఆ విప్లవకారుల భావాలు, వారి స్వీయ రచనలు, జైలు డైరీలు, సందేశాలు, వారి సమకాలీకులు వారి గురించి రాసిన స్మృతులు చదివితే మాత్రం సామ్రాజ్యవాద వలస పాలన అంతం కావడంతోనే వారి లక్ష ్యం పూర్తికాలేదని విదితం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గడప శేఖర్, రవికుమార్, రాజయ్యా, సరిత, గీత, శారద, ప్రభాకర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## వేముల శంకర్‌కు డాక్టరేట్ అవార్డు

*భూపాలపల్లి, మార్చి 23, ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజషన్ ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఐటీ మాస్టర్ డైరెక్టర్ వేముల శంకర్‌కు డాక్టరేట్ ఆవార్డు వరించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్(యూఎస్ఏ) గౌరవ డాక్టరేట్‌ను అందించింది. జిల్లా కేంద్రంలో గత 11 సంవత్సరాలు ప్రతి సంవత్సరం 350-400 యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం ఆసుపత్రికి అందిస్తూ, వేలాది ప్రాణాలను రక్షి స్తున్నారు. అవయవదానం అవశ్యకతపై విద్యా సంస్థలలో అవగహణ కార్యక్రమాలు, ప్రచార యాత్రలు నిర్వహించారు. హరిత హారం కార్యక్రమాల్లో పాల్గొని 5వేల మొక్కలను నాటించి 8,900వేల మంది ఉచిత కంప్యూటర్ శిక్షణ, 4వేల మందికి వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించారు. ఏప్రిల్ 17వ తేదిన హైదరాబాద్‌లో ఈ ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డును అందించనున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరు కృషి చేసిందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

## బీజేపీ పార్టీ నాయకులు అంభాల ప్రతాప్‌ని కలిసిన బిజెపి పార్టీ నాయకులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రతాప్ ను బిజెపి పార్టీ నాయకులు వారి నివాసంలో కలిసి మందలించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. ప్రమాదవశాత్తూ కాలు విరిగి ప్యాక్చర్ అయిన విషయాన్నీ తెలుసుకుని భారతీయ పార్టీ నాయకులు వారి స్వగృహములో వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు వారు అన్నారు ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. మాజి సర్పంచి బూర్గుల రామారావు సామాల సురేష్ రెడ్డి ముష్కే వెంకటేష్ యాదవ్. అడేపూ శ్రీవర్ధన్. చిదురాల వెంకటేష్. పెరుగు మదు. కోడెం రమేష్. సూర్యనారాయణ. గనబోయిన



మహబూబాబాద్ వార్త

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు



**మహబూబాబాద్ టౌన్,మార్చి23,(ప్రభాతవార్త):** భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగాణంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ అధ్యక్షులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు బలిదానం ఇచ్చిన రోజని గుర్తుచేశారు. విప్లవం ద్వారానే దేశ విముక్తి గావించబడుతుందని నమ్మి ఆ మార్గంలోనే భారతదేశ దాస్య శృంఖాలను తెంచ్చడానికి చిరునవ్వులతో ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరులని కొనియాడారు. నేటి యువత ఆ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మానవీయ విలువల కోసం, అంతరాలు లేని సమాజం కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తండా సదానందం, కోశాధికారి కొమిరే ఉప్పలయ్య, ఏర్పుల వీరస్వామి, ఆశయ, సైదులురెడ్డి, శ్రీనివాస్, భావ్‌సింగ్, రవి, శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, బోడ లక్ష్మణ్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

**కురవి,మార్చి23,(ప్రభాతవార్త):**




ఐపిఎల్ సీజన్ ప్రారంభమైనందున ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కురవి ఎస్సై సతీష్ తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ బెట్టింగ్‌ల వల్ల ఆర్థికంగా నష్టపోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. బెట్టింగ్‌కు సంబంధించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఘనంగా షహీద్ దివాస్ వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి23,(ప్రభాతవార్త):**



భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతి స ందర్భంగా నేతాజి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక విజ్‌డం స్కూల్ సర్కిల్ దగ్గర వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతాజి సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్డాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితంగానే ఈరోజు మనం ప్రతిఫలాలు అందుకుంటున్నామని, అటువంటి స్వాతంత్ర్య సమరయోధులను తప్పనిసరిగా స్మరించుకోవాల్సి న అవరసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం కోసం వారి ప్రాణాత్యాగం మరువలేమని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లాలో సుఖ్‌దేవ్, రాజ్‌గురుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాశెట్టి లక్ష్మణ్, కుదురుపాక వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మినారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, ఉపాద్యాయులు సోమయ్య, మధు, రఘు, శివకృష్ణ, బాలలు రదీ, ప్రియాన్ష్, రుద్రాన్, మేఘ దత్తాత్రేయ సావర్కం పాల్గొన్నారు.

## ఛలో మానుకోట సభను విజయవంతం చేయాలి

### -ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్

**బయ్యారం,మార్చి23,(ప్రభాతవార్త):** ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 29న మహబూబాబాద్ జిల్లాలో జరిగే ఛలో మానుకోట సభను విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, మండల అధ్యక్షుడు నరేష్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని జగ్గుతండాలో సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 12శాతం జనాభా కలిగి ఉన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలకభూమిక పోషించామన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినా గిరిజనులకు సరైన న్యాయం చేయలేదని, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించాలేదని ఆరోపించారు. గిరిజనుల హక్కుల సాధనకై జరిగే సభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సాల్కి, సరోజ, జ్యోతి, బుజ్జి, చిన్ని, సుఖి, అంజలి, సుశీల, నీల తదితరులు పాల్గొన్నారు.



## పేద చిరు వ్యాపారస్తులకు ఉచితంగా వస్తువుల పంపిణి

**పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త**



నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమటీ రాష్ట్ర చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల ఆరుగురు పేద, చిరు వ్యాపారస్తులకు నెక్ ద్వారా వివిధ రకాల వస్తువులను ఉచితంగా అందజేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతంగౌడ్, మండల బిజెపి నాయకులు చీమల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పర్వతగిరి, మార్చి 23, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మాడుగుల యాకాంతం, దొనికెల ఐలమ్మలు మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళ్లర్పించారు. బిఆర్‌ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ మాలతి సోమేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, చీదురు తిరుపతి, నాగుల బాబు, కురిమిళ్ల దుర్గారావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్, బరిగల వెంకటేశ్వర్లు, పెండ్యాల మురళి, మాడుగుల అఖిల్, ఆడెపు శ్రీనివాస్, పెండ్యాల శ్రీధర్, కక్కెర్ల సాయిలు, యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక

**దుగ్గొండి, మార్చి 23, ప్రభాతవార్త**





పద్మశాలి సంఘం నూతన గ్రామ కమిటి అధ్యక్షులుగా కొలిపాక భాస్కర్‌ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పద్మశాలి సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు కందకట్ల మదన్మోహన్ కార్యదర్శి అన్నమొగిళి, కోశాధికారి దాసి నవీన్, కార్యవర్గ సభ్యులు కుక్కల బిక్షపతి కొలిపాక చిన్న భాస్కర్, కొలిపాక సుభాష్, వెంగల బిక్షపతి, కూచన రాజేందర్, కూచన రంజిత్, కొలిపాక వెంకటేష్, అక్కపెల్లి సూరయ్య, కొలిపాక సతీష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతానన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే విధంగా అహర్నిషలు కృషి చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**కురవి,మార్చి23,(ప్రభాతవార్త):**




భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక మండలపార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలసి విప్లవ పంథాలో పోరాటాన్ని నడిపి పార్లమెంట్‌పై పొగబాంబు విసిరి దేశ ప్రజల స్వతంత్ర్య ఆకాంక్షను తెలిపి ఆంగ్లేయుల కుట్రలో భాగంగా 23సంవత్సరాల వయస్సులోనే ఉరితాడును ముద్దాడి వీరమరణం పొందారని కొనియాడారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

## సిపియం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**కురవి,మార్చి23,(ప్రభాతవార్త):**




భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య మాట్లాడుతూ భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహానీయులని కొనియాడారు. వారి ఆశయ సాధనకై నేటి యువత దోపిడి అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపు సుధాకర్, గంధసిరి శ్రీనివాస్, కిషన్, కృష్ణయ్య, పద్మ, మల్లమ్మ, యశోధ, బిక్షపతి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కుంజ రాము వర్ధంతిని విజయవంతం చేయాలి

**బయ్యారం,మార్చి23,(ప్రభాతవార్త):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లి గ్రామంలో ఈనెల 27న నిర్వహించే కుంజ రాము 20వ వర్ధంతిలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అధ్యక్షతన సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి స్వయం పాలన కావాలని, ఐదో షెడ్యూల్ ప్రకారం ఆదివాసిలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరారు. ఈ వర్ధంతి సభకు ఆదివాసి సమాజం, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజాశ్రామికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మల్లెల రాము, బూర్క యాదగిరి, వెంకటరత్నం, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ

**- పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా**

*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*

జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యూ జే (ఐజేయు)ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించి, అసెంబ్లిలో కూడా బిల్లు ఆమోదించడంతో తల్లాడ మండల బిసి కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ముఖ్యమంత్రి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మానిపెస్టోలో ప్రకటించిన విధంగా బిసిల రిజర్వేషన్‌ను పెంచి చారిత్రాత్మకంగా అమలుచేయడంతో పాటు బిల్లు ఆమోదించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల మద్ధతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, గోవిందు శ్రీను, బిసి సంఘం అధ్యక్షుడు గోగుల రాఘవ, కోసూరి వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు నేషనల్ కౌన్సిల్ అవార్డు అందజేత

*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

సామాజిక కార్యక్రమాలు చేస్తున్న మా రత్తమ్మ సొసైటీ చైర్మన్ ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ కౌన్సిల్ అవార్డు అందజేసి సన్మానించారు. తల్లాడ మండలంతో పాటు వివిధ మండలాల్లో తల్లి జ్ఞాపకార్ధం సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీనివాస్ సేవలను గుర్తించి కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచ్చేరి యునైటెడ్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమిళనాడు సీఎం స్టాలిన్ సోదరుడు దేవేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరస్పాండెంట్ గోపి కర్ణన్, గణేష్, మౌనిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29వ తేదీలోపు ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలి

*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంబంధించి ఈ నెల 23వ తేదీ వరకు ఆస్తి పన్నులు 60 శాతం వసూలు చేయడం జరిగిందని, మిగిలిన 40 శాతం ఆస్తి పన్ను బకాయి దారులు వెంటనే ఈ నెల 29వ తేదీ లోపు చెల్లించి పట్టణాబివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సూజత సూచించారు. లేనియెడల బకాయిదారుల పేర్లు జంక్షన్ల వద్ద పబ్లిక్ ప్రదేశాల్లో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే వారి ఆస్తులు పురపాలక సంఘం 2019 చట్టం ప్రకారం జప్తు చేయబడుతుందని, ఈ నెల 31వ తేదీ వరకు అన్ని రోజుల్లో సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో పన్నులు స్వీకరించబడుతుందని, ఎవరైనా ఇండ్లు, నిర్మాణాలు శిధిలావస్థలో నిరుపయోగంగా ఉండి పన్నులు వస్తుంటే ప్పటి వరకు ఉన్న పన్నులు ఈ నెలలోపు కడితే వచ్చే ఏడాది నుంచి పన్నులు రాకుండా చేయవచ్చుని, పట్టణ ప్రజలరూ వెంటనే పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తుల బీభత్సం

*ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 23*



తాళం పగలగొట్టి బియ్యం బస్తాలు ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని చిన్నముప్పారం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలకొట్టి బీరువాతాళాలు పగలగొట్టి చిందర వందర చేశారు బియ్యం బస్తాలు, ఒక మైక్ సెట్, మోత్, ఎత్తుకెళ్లి నట్లు స్థానికులు తెలిపారు దొంగిలించిన వారిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు



## అద్దంకిని కలిసిన మాలమహానాడు

*నెల్లికుదురు.మర్చి 23,ప్రభాతవార్త*

జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు శాసనమండలి సభ్యులు గౌ,,శ్రీ. డాక్టర్ అద్దంకి దయాకర్ గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మరియు మానుకోట జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ అద్దంకి సైన్యం యువసేనల వ్యవస్థాపక అధ్యక్షులు గార ఉపేందర్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు సంద అనిల్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్ తొర్రూరు డివిజన్ యువ నాయకులు ఎనమల రాకేష్ నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ మరియు మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



## భగత్ సింగ్ 94వ వర్ధంతి

*నెల్లికుదురు.మర్చి 23,ప్రభాతవార్త*

నెల్లికుదురు మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప మహానాయకుడు భగత్ సింగ్ రాజగురు సుఖుదేవ్ అని అన్నారు వారి ఆశయ సాధన కోసం యువతి యువకులు దోపిడీ అసమానతలు అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు వారి యొక్క ఆశయాలను వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలు సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హెచ్చ్ వెంకన్న చంద్రయ్య విరమల్లు యాకయ్య బిక్షం వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలు సామరస్యానికి దాతృత్వానికి ప్రతీకలు

*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*

ధార్మిక చింతనకు వెల్లివిరిసే ఆధ్యాత్మిక పరిమళాలు కఠిన నియమనిష్టలతో ఉపవాస దీక్షలు సామరస్యానికి దాతృత్వానికి దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేష అన్నారు. ఈరోజు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి కార్యాలయంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖమర్, రంజాన్ అలీ,

# తొర్రూరు వార్త

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి

**ఎంపీడీవో యాకయ్య**

*నర్సింహులపేట,ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాలు శివారు తండాలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో కిన్నెర యాకయ్య పంచాయతీ కార్యదర్శులు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముందస్తుగా త్రాగునీటి సమస్యపై గ్రామ గ్రామాన సిబ్బంది పర్యటించి త్రాగునీటి సమస్య తలెత్తకముందే ప్రత్యమ్మయ ఏర్పాట్ల కోసం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు.

## క్రైస్తవ పుస్తకాలు తగలపెట్టడం సరికాదు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

*దంతాలపల్లి మార్చి 21( ప్రభాత వార్త )*



మండలం లోని బీరిశెట్టిగూడెం గ్రామం లో గురువారం,ఏసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని పెట్రోల్ పోసి తగలబెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షి ంచాలని క్రైస్తవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి డేవిడ్,నర్సింలపేట మండల అధ్యక్షులు వీరన్న,సూరబోయిన దావీద్ లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,దంతాలపల్లి మరిపెడ బంగ్లాకు చెందిన విశ్వాసులు,సేవకులు బీరిశెట్టిగూడెం గ్రామం లో ఏసుక్రీస్తు సువార్త ప్రకటిస్తుండగా వారిని అడ్డుకున్న కొంతమంది వ్యక్తులు యేసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని అడ్డగించి వారితో గొడవకు దిగి వారి చేతిలో ఉన్న క్రీస్తు పుస్తకాలను వారి ముందే తగలబెట్టి, సరికాదని వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో అన్ని క్రైస్తవ సంఘాలు ఆ ద్వర్యం భారీ ఆందోళనలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ పాస్టర్లు భాస్కర్, దావీదు, మీకాఏ ల్, రాజేష్, సతీష్, జ్ఞానప్రకాష్, సమయల్, ఇస్సాకు, బ్రహ్మము రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

**తాసిల్దార్ నాగరాజు**

*నరసింహుల పేట ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధన మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుల నుండి మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ నాగరాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఎవరైనా మట్టిని తీసుకోవాలంటే తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకోవాలని దీనికి వ్యతిరేకంగా ఎవరైనా మట్టిని తరలిస్తే కేసు నమోదు చేయడం జరుగుతున్న హెచ్చరించారు.

## 6 గ్యారెంటీ పథకాలు అమలే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

*నరసింహుల పేట ప్రభాతవార్త*



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయములోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని బీసీ రిజర్వేషన్ పెంచడంతోపాటు ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి ఆస్తిపన్ను కీలకం

### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

*మిర్యాలగూడ.మార్చి 23 ప్రభాతవార్త*

మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు నిధులు సమకూరుస్తుందని మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికి తోడ్పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. ఆదివారం రాత్రి ఆయన మాట్లాడుతూ చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ, పట్టణ పరిధిలోని ఇంకా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తి యజమానులందరు త్వరితంగా ఇంటి, ఆస్తి పన్నును చెల్లించాల్సిందిగా కోరారు. ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపర చర్యలు. ఆస్తి జప్తుకు దారితీయవచ్చు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా కాలంగా చెల్లించాల్సిన పన్నులు ఉన్న ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చుఅనేక పద్ధతుల ద్వారా చెల్లింపు వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని లేదా మీ సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి పిఒఎస్ మిషన్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించుకోవచ్చు అన్నారు. అధికారిక వెబ్‌సైట్ కి లాగిన్ అయి మీ ఇంటి నెంబర్ ద్వారా మీ ఆస్తి పన్ను ను చెల్లించుకోవచ్చున్నారు. మీసేవ కేంద్రంను సంప్రందించాలన్నారు. ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ ఉన్నారు.

## పోరాటాల ఫలితమే ఉరిశిక్ష

*మిర్యాలగూడ. మార్చి 23 ప్రభాతవార్త*

పోరాటాల ఫలితంగానే ప్రణయ్ హంతకులకు న్యాయ స్థానం ఉరిశిక్ష జీవిత ఖైదు శిక్ష లు వేసినట్లు కుల వివక్ష పోరాటసంఘము రాష్ట్ర అధ్యక్షులు జయరాజు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లో మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకున్న ప్రణయ్, అమృత కుటుం బ సభ్యుల వ్యక్తిత్వ హననం చేస్తూ కోర్టు తీర్పు పట్ల కొన్ని సోషల్ మీడియా టీవీ లలో తప్పుడు ప్రసారం చేయడం పట్ల అభ్యన్తరం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేరస్తులకు సరైన శిక్ష పడేలా కృషి చేసిన పీపీ నర్సింహా కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తి తో మిగతా కుల దూరహంకార హత్యా కేసుల్లో సత్వర కఠిన తీర్పులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా కుల నిర్మూలన సంఘాల



ఆధ్వర్యంలో పోరాటాలు సాగిస్తామని అందుకు ప్రజా సంఘాల సభ్యులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అభినవ్ బూరం, డాక్టర్ రాజు, రామయ్య, అలివేలు, కుంద శ్రీనివాస్, మోజం హుస్సేన్, నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బీబీనగర్, మార్చి 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995 96 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం బీబీనగర్ పట్టణ శివారులో గల మండువ హోమ్స్ లో అధ్యక్షులు కాసుల ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నారు. తమ బ్యాచ్ లో మొత్తం 116 మందికి సంవత్సర కాలపరిమితితో కూడిన ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకున్నారు. అందులో పది మందికి బీబీనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి తన స్వంత నిధులతో చేయించి తన స్నేహితుల పట్ల ఉన్న స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ సరుకుల పంపిణీ

*భువనగిరి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష ్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సుబ్బురి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికిం లక్ష్మీ ్మనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్, తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



*కోదాడ, మార్చి 23, ప్రభాతవార్త:*

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన యువ కెరటం భగత్ సింగ్ అని వారి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణం లోని ఖమ్మం క్రాస్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి చిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడాడు. 1931 మార్చి 23 రాత్రి 7:30 గంటలకి భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్ రాజు గురువులను హుస్సేన్ సవాల్ చేల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు . ఉరి ఎదురుగా కనిపిస్తూన్నా వారు అధైర్య పడలేదని చిరునవ్వుతోనే మృత్యును కౌగిలించుకొని దేశ స్వతంత్రం కోసం తమ పాణాలను అర్పించారని, తుది శ్వాస వరకు భారతీయ సమాజంలో పెరుగుతున్న మతతత్వ స్వభావాన్ని విమర్శించిన నాస్తికవాది భగత్ సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న అరాచకత్వానికి వ్యతిరేకంగా 1929లో ఢిల్లీ సెంట్రల్ అసెంబ్లీపై బతికేశ్వర్ దత్తుతో కలిసి భగత్ సింగ్ బాంబు విసిరారు పారిపోకుండా అక్కడే నిలబడి సామ్రాజ్యవాదం నశించాలి , ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారని వారన్నారు ఈ సందర్భంగా కమ్యూనిస్టులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించారు. కార్మికులను రైతాంగాన్ని విద్యార్థి యువకులను ఉద్యమంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారని ఈ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలలో యువతీ యువకులు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు. టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, నక్క గోపి, గొర్రె ముచ్చు మరి అన్న, మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఏడుకొండలు, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, సామిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇటికాల శేషయ్య, గంటేల శ్రీను భూమా శ్రీను, వెంకటరత్నం, తదితరులు జోహార్లు అర్పిస్తూ పాల్గొన్నారు.

## జెమిలి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కో కన్వీనర్

*భువనగిరి రూరల్ మార్చి 23 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ఆదివారం మండల కన్వీనర్ వడ్డే బోయిన వెంకటేష్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ కీసరి తిరుమలరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించి, ప్రజలకు ఎలా వివరించాలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి, కో కన్వీనర్ నల్లమస శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్, జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బుర్గు మణికంఠ, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, మట్ట ఆంజనేయులు, సాదినేని ఉపేందర్, సిద్దు , బాల్నరసింహ ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, తోటకూర వెంకటేష్, గజ్జి నరేష్. గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు బాలకృష్ణ, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి




*చిలుకూరు మార్చి 23 ప్రభాతవార్త*

భారతదేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను అర్పించిన మహా నాయకుడు కామ్రేడ్ భగత్ సింగ్ అని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ అన్నారు ఆదివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కాగడాల ప్రదర్శన చేసిన అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుల మత వర్గ విభేదాలు లేని సమాజం కోసం ఆయన ప్రాణ త్యాగం చేశారని ఆయన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అనంతుల రాము సిరాపురపు శ్రీను మహేష్ మాదారపు వెంకటి ఎస్కే జానీ జగదీషు, లక్ష ్మయ్య రఫీ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మాధవ గూడెం గ్రామంలో భగత్ సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగేటి రాములు కిరణ్ మల్లయ్య రాములమ్మ తదితరులు ఉన్నారు

## రాంరెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ

*కూసుమంచి, మార్చి 23 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల పరిధి పాలేరు గ్రామంలో యడవల్లి రామిరెడ్డి మాతృమూర్తి శనివారం మృతిచెందటంతో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భద్రమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

